# అన్నదాత అరణ్యారోదన

## తరుగు పేరుతో లక్ష్మీ గణపతి మిల్లర్ దోపిడీ

- అగ్రిమెంట్‌పై సంతకాలు చేస్తేనే కొనుగోలంటూ హుకుం జారీ
- రైతన్నలను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్
- అధికారులు, ధాన్యం సెంటర్ నిర్వాహకుల కనుసన్నలోనే
- వ్యవహారం అంటూ పలు విమర్శలు
- కాగితాలకే పరిమితం అవుతున్న ప్రజాప్రతినిధుల ఆదేశాలు

2 లో..



ప్రభాతవార్త ఏటూర్ నాగారం: ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యమును తరుగు పేరుతో గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో గల లక్ష్మీ గణపతి రైస్ మిల్లర్ రైతన్నలను నిలువ దోపిడీ చేస్తున్నారు. క్వింటాలు ధాన్యానికి 10 కిలోలు చొప్పున భారీ స్థాయిలో కటింగ్ కు పాల్పడుతున్నాడు. తమ నిబంధనలు ఒప్పుకొని అగ్రిమెంట్‌పై సంతకాలు చేస్తేనే కొనుగోలు చేస్తామని సదరు మిల్లర్ హుకుం జారీ చేయడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు.


వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 20, మే 2025 16 పేజీలు



కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త :

## కాళేశ్వరాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- పుష్కర స్నానం ఆచరించిన కేంద్ర మంత్రి దంపతులు

2 లో..




## తాడ్వాయిలో ఘోరరోడ్డు ప్రమాదం..!!

- ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఇసుక లారీ.. ఇద్దరు దుర్మరణం
- మరో ఇద్దరు చికిత్స పొందుతూ మృతి,
- తీవ్రంగా గాయపడిన 26 మందికి ఎంజిఎంలో చికిత్స..
- మేడారం దర్శనానికి వెల్లివస్తున్న క్రమంలో దుర్ఘటన
- మృతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు



తాడ్వాయి ప్రభాతవార్త (మే19) : తాడ్వాయిలో మండల కేంద్ర సెల్స్ డిపో వద్ద అర్థరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏటూరునాగారం నుంచి వేగంగా హన్మకొండ వైపు వెళ్తున్న ఇసుక లారీ ఆగి ఉన్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌లో ప్రయణిస్తున్న 30 మందిలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడె మృతిచెందారు.

2లో









# అన్నదాత అరణ్యరోదన

## తరుగు పేరుతో లక్ష్మీ గణపతి మిల్లర్ దోపిడీ

## అగ్రిమెంట్‌పై సంతకాలు చేస్తేనే కొనుగోలంటూ హుకుం జారీ

## రైతన్నలను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్

## అధికారులు, ధాన్యం సెంటర్ నిర్వాహకుల కనుసన్నలోనే వ్యవహారం అంటూ పలు విమర్శలు

## కాగితాలకే పరిమితం అవుతున్న అధికారులు ప్రజాప్రతినిధుల ఆదేశాలు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యమును తరుగు పేరుతో గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో గల లక్ష్మీ ౹ గణపతి రైస్ మిల్లర్ రైతన్నలను నిలువ దోపిడీ చేస్తున్నారు. క్వింటాలు ధాన్యానికి 10 కిలోలు చొప్పున భారీ స్థాయిలో కటింగ్ కు పాల్పడుతు న్నాడు. తమ నిబంధనలు ఒప్పుకొని అగ్రిమెంట్ పై సంతకాలు చేస్తేనే కొనుగోలు చేస్తామని సదరు మిల్లర్ హుకుం జారీ చేయడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కొట్టుమిట్టాడు తున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆవేదనను ప్రభాతవార్త ముందు వ్యక్తం చేస్తూ వివరాలు తెలియజేశారు. స్థానికంగా ఉన్నటువంటి మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఎక్కెల ధాన్యం సెంటర్ నందు రైతులు సుమారు 800 బస్తాల ధాన్యాన్ని గత నాలుగు రోజుల క్రితం విక్రయించినట్లు రైతులు తెలిపారు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ధాన్యం సెంటర్ నిర్వాహకులు గోవిందరావుపేట మండలంలోని పస్ర లక్ష్మీ ౹ గణపతి మిల్లుకు పంపినట్లు నిర్వాహకులు తెలిపినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ అసలు విషయం ఇప్పుడే మొదలైంది అంటూ రైతులు తమ పంపిన ధాన్యము తడిసి ముద్దయిందని రంగు మారిందని క్వింటాలుకు 10 కేజీల తరుగుకు ఒప్పుకుంటేనే ధాన్యం దింపుతామని మిల్లర్ చెప్పారని ధాన్యం సెంటర్ నిర్వాహకులు చెప్పడంతో రైతులు చేసేది లేక వారు ఏర్పాటు చేసిన వాహనము నందు పస్ర లోని మిల్లర్ దగ్గరకు వెళ్లి అసలే మేము ప్రకృతి కన్నెర్ర చేయడంతో అకాల వర్షాలతో ఆగమాగమై నిండా మునిగిన్నామని మా పరిస్థితి అర్థం చేసుకొని కింటాకు 5 కేజీల తరుగు తీసుకోమని ఎంత బ్రతిమిలాడి దండం పెట్టిన వినకపోవడంతో చేసేది లేక ఎట్టకేలకు క్వింటాలుకు 7 కేజీల తరువుకు ఒప్పుకున్నా సరే అగ్రిమెంట్ పై సంతకం చేస్తేనే కొనుగోలు చేస్తామని కరాకండిగా చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో మిల్లర్ పెట్టిన నిబంధనలను ఒప్పుకొని సంతకాలు చేశామని పలువురు రైతులు వివరించారు. ఇంత జరిగిన తర్వాత మరల ఈ రోజు అనగా సోమవారం ఉదయం ధాన్యం సెంటర్ నిర్వాహకులు రైతులను మరలా పిలిచి మీ ధాన్యం పూర్తిగా పాడైపోయినాయని క్వింటాలుకు 10 కేజీల తరుగు ఒప్పుకుంటేనే మిల్లర్ దించు కుంట అనిచెప్పున్నాడని తెలపడంతో రైతుల పరిస్థితి మూలిగే నక్క పై తాటికాయ పడ్డ చందంగా మారింది. దీంతో రైతులు అన్నదాతల అరణ్యరోధన వినే నాథుడే లేడా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు ధాన్యం సెంటర్ల నిర్వాహకుల కనుసనల్లోనే వ్యవహారం అంతా నడుస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు మంత్రుల ఆదేశాలు కాగితాలకి పరిమిత మయ్యాయ అంటూ పలు విమర్శలు గుప్పిస్తున్నారు. తరుగుపేరుతో మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలంటూ పలు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న మిల్లర్లు ఇవేమీ మాకు పట్టవులే అంటూ వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### డిటి రామచందర్ వివరణ:

తరుగుపేరుతో లక్ష్మీ ౹ గణపతి రైస్ మిల్లర్ ధాన్యం కోతలు చేస్తున్న విషయాన్ని డీటీ రామ్ చందర్ దృష్టికి చరవాణి ద్వారా చేరవేయగా మిల్లర్ యజమానితో మరియు ధాన్య సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతానని దాటవేశారు.



# తాడ్వాయిలో ఘోరరోడ్డు ప్రమాదం..!!

**తాడ్వాయి ప్రభాతవార్త (మే19)**

తాడ్వాయిలో మండల కేంద్ర సెల్స్ డిపో వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏటూరునాగారం నుంచి వేగంగా హన్మకొండ వైపు వెళ్తున్న ఇసుక లారీ ఆగి ఉన్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌లో ప్రయణిస్తున్న 30 మందిలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలి అక్కడిక క్కడె మృతిచెందారు. గాయాలైన వారిని స్థానికులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరో ఇద్దరు మృతి చెందారు. మిగతా కూడ తీవ్రంగా గాయాలు కాగా అరుపులు, కేకలు వేశారు. రాత్రిసమయం అయినందున సమీపంలోగల ఇండ్లవాల్లు సంఘట న స్థలానికి వచ్చారు. ఆటోడ్రైవర్లు సైతం సేవలను అందించారు. గాయ పడిన క్షేతగాత్రులను స్తానిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. స్టాప్ నర్స్ మల్లిక, ఎ ఎన్ ఎం క్షేతగాత్రులకు ప్రథమచికిత్స చేశారు. సీరియస్‌గా ఉన్న వాల్లను వరంగల్ ఎంజిఎంకు తరలించారు ఆయ్యే ఏతల్లికన్నబిడ్డో ఇక్కడ ప్రాణాలు వదిలేని తాడ్వాయి నర్సింగాపురం, ఎస్టీకాలనీ, ప్రజలందరు కన్నీరు పెట్టారు. ఘోరమైనరోడ్డు ప్రమాదమని ఇంతటిదారుణం ఏప్రమా దంలో చూడలేదని, ఇసుకలారీలపై మండిపడ్డారు. మరుసటిరోజు సోవ ంవారం వరంగల్ ఎంజిఎంలో చికిత్సపొందుతున్న వారిలో మరొక ఇద్దరు మృతి చెందినట్లు తెల్సింది. మృతిచెందిన వారిసంఖ్య నాలుగుకు చేరింది. మేడారంవెల్లివస్తు,,,మృత్యుఘోష,,!!రోడ్డుప్రమాదంలో గాయపడిన, మృతిచెంది వారంతా మేడారం వెల్లి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్సించుకును మొక్కులు సమర్పించారు. చీకటికావడంతో తిరిగివెల్లెందుకు మేడారంలో ట్రాక్టర్ బయలుదేరింది. తాడ్వాయిమండల కేంద్రానికి ట్రాక్టర్ చేరుకుంది.సేల్స్ డిపోసమీపంలో ఆపారు దాహంవేసిన వాల్లుమంచినీల్లు తాగుతున్నారు. ఈక్రమంలో ఏటూరినాగారం వైపు నుంచివేగంగా వస్తున్న ఇసుకలారీ ఆగి ఆగి ఉన్న ట్రాక్టర్ ను డికొట్టింది. ట్రాక్టర్ బొల్తాపడింది ఇందులో ప్రయణిస్తున్న వాల్లందరు చెల్లచెదురై రోడ్డుపై విసరికొట్టినట్లు పడ్డకరు. భద్రాద్రికొత్తగూడెం వాల్లని,,,!రోడ్డుప్రమాదంబొ మృతిచెందిన తీవ్రం గా గాయపడిన వాల్లంతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిదిలోని ఓ గ్రామానికి చెందివవారు కాగా మేడారం మొక్కుబడులు ఉండగా ట్రాక్టర్ బయలుదేరి వచ్చారు. తిరుగుప్రయ ణం లో మృత్యువు రోడ్డుప్రమాదంలో వెంటాడిందని క్షేతగాత్రుల బందువులు తెలిపారు. పోలీసులు కేసు నమొదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీడ్రైవర్ ను అదుపులోకి తీసుకు న్నారు. వరంగల్ ఎంజిఎంలో చికిత్సపొందుతున్న వాల్లలో కొందరి పరిస్తి థి విషమంగా ఉన్నట్లుతెల్సింది.గాయాలు తీవ్రంగా తగలడంతో కొందరిని హైద్రాబాద్ కుపంపించినట్లు బందువులు తెలిపారు వాల్లపరిస్థితికుడ విషమంగా ఉన్నట్లు మెరుగైన వైద్యం చేస్తున్నారు.

# కాళేశ్వరాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి..

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ .. పుష్కర స్నానం ఆచరించిన కేంద్ర మంత్రి దంపతులు

**కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త :** కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటా యించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించా లన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్నిఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిజెపి రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











## చల్లబడ్డ వాతావరణం!!

### పలుచోట్ల వర్షం... ఉరుములు... మెరుపులు!!

### పగలు ఎండ... రాత్రి వర్షం!!

### తడుస్తున్న వడ్ల రాసులు... వరి కోతలకు ఆటంకం

*( పరకాల ప్రభాత వార్త)*

ఉపరితల ఆవర్తనం ఉపరితల ద్రోణి ప్రభావంతో వాతావరణం కాస్త చల్లబడింది. అదివారం అర్ధ రాత్రి పరకాల డివిజన్ వ్యాప్తంగా పలు చోట్ల ఓ మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం వరకు ఎండలు మండిపోయాయి. ఉన్నట్లుండి వాతావరణంలో మబ్బులు కమ్ముడం, గాలులు వీచడంతో ఉక్కపోత నుండి కాస్త ఉపసమనం కల్గినట్లైంది. అర్ధ రాత్రి పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. రాత్రి పూట గంటల తరబడిగా వర్షం పడడంతో వానాకాలాన్ని తలపించింది. నిప్పుల కొలిమిలా మండేలా ఎండల తాకిడి నుండి వర్షం వల్ల చల్లటి వాతావరణం ఏర్పడడంతో ప్రజలకు కాస్త రిలీఫ్ లభించినట్లైంది. వర్షం వల్ల పలు చోట్ల వరి ధాన్యం రాసులు తడిసిపోయాయి. వరి కోత పనులకు ఆటంకమేర్పడిందని రైతులు పేర్కొన్నారు. వాతావరణంలో మార్పులు... వాతావరణంలో ఒకేసారి మార్పురావడంతో అంతా రివర్స్ అయినట్లైంది. శని, అది వారాల్లో పగటి ఉష్ణోగ్రతల 44 డిగ్రీల సెల్సియస్ గా నమోదైన పరిస్థితి నుండి ఒక్కసారి మబ్బులు కమ్ముకోవడంతో కనిష్ఠ ఉష్ణోగ్రతలకు పడిపోయింది. అదివారం సాయంత్రం వరకు పలు ప్రాంతాల్లో తీవ్రమైన ఎండలు కాచాయి. ఉక్కపోతతో జనం అల్లాడిపోయారు. రైతులు వరి కోతల పనులు జోరుగా సాగించారు. వడ్ల రాసుల్ని పెకిలించి తేమ లేకుండా ఆరబోసుకున్నారు. రాత్రి కావస్తుండగానే మబ్బులు కమ్మి వాతావరణం చల్లబడింది. ఆకాశమంతా నల్లబడి ఈదురు గాలులు వీచాయి. ఒక్కసారి వర్షం అందుకుంది. అలా మొదలైన వర్షం అర్ధ రాత్రి వరకు కొనసాగింది. వర్షం కురియడంతో వాతావరణం చల్లబడి ఉపశమనంగా మారడంతో ఉక్కపోత తగ్గింది. రాత్రి ఉష్ణోగ్రతలు ఉన్నంటుండి పడిపోవడంతో చక్కటి వాతావరణ పరిస్థితులేర్పడ్డాయి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో వర్షం వల్ల పలు చోట్ల ఆటంకాలేర్పడ్డాయి. వర్షంతో తడిసిన ధాన్యం... వరి కోతల పనులకు ఇబ్బందులు యాసంగి సీజన్ వరి కోతల పనులు జోరుగా సాగాయి. ఎండలు కాస్తుండడంతో వరి పైర్లను రైతులు వరి కోత యంత్రాల ద్వారా కోత పనులు చేయించారు. పొలాల్లో తడారడం వల్ల వరి కోత మిషన్ల వేగంగా పనిచేశాయి. టైర్ మిషన్ల ద్వారానే వరి కోతలు కోశారు. అదివారం రాత్రి పడిన వర్షంతో వరి పొలాల్లో నీరు చేరి బురదగా మారింది. బురద పొలాల్లో వరి కోత మిషన్ల ద్వారా కోత పనులు చేయడం వీలుకాదని రైతులు పేర్కొంటున్నారు. మళ్లీ ఎండలు కాస్తే తప్ప ఒకటి రెండు రోజుల పాటు వరి కోత పనులు సాగవు. మరో పక్క ఇప్పటికే వరి కోతలు పూర్తయిన రైతులు ధాన్యాన్ని తేమ శాతం 17 ఉండేలా ఆరబోశారు. అక్కడక్కడ ధాన్యం రాసులపై పట్టాలు కప్పలేదు. ఉన్నట్లుండి వర్షం కురియడంతో రైతులు వడ్ల రాసులు, ధాన్యంపై పట్టాలు కప్పడం వీలుకాలేదు. దీంతో వర్షం కురిసిన ప్రాంతాల్లో ధాన్యం రాసులు తడిసిపోవడం వల్ల రైతుకు నష్టం ఏర్పడనుంది.



## గోదాం ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

*పరకాల మే 19 (ప్రభాత వార్త)*

పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2వేల మెట్రిక్ టన్నుల నిలువ చేసే ధాన్యపు బస్తాల గోదాంను పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాం స్థానిక రైతులకు ఎంతో ఉపయోగపడనుందని, పంట దిగుబడులను సమర్థవంతంగా నిల్వ చేయడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాసెసింగ్ సదుపాయాలను కల్పించగలదని పేర్కొన్నారు. రైతులు తమ ఉత్పత్తులను తగిన ధరలకు విక్రయించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దిగుబడుల నష్టం తగ్గి, ఆదాయం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, నల్లెల్ల కుమారస్వామి, మేనేజర్ రాజు, హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షుడు లంకదాసరి అశోక్, మార్కెట్ సిబ్బంది రాజేష్ , హమాలి సంఘం యూనియన్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్లో ఉమ్మడి వరంగల్ కు తృతీయ స్థానం

*ప్రభాతవార్త సుబేదారి:*

తెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ అండర్16 లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి సరిగా జరిగిన మిక్స్ డబుల్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మన వరంగల్ జిల్లా క్రీడాకారులు తృతీయ స్థానంలో బ్రాంజ్ మెడల్ ను కైవసం చేసుకోవడం జరిగింది. 33 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులతో తలపడి జిల్లాకి తృతీయ బహుమతి తీసుకువచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలిపిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మొహ్మద్ అజీజ్ ఖాన్ గారు, జిల్లా క్రీడా పాదిసంస్థ అధికారి గుగులోతు అశోక్ కుమార్ గారు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుల సృజన్ కాంత్ గారు, సెక్రటరీ సూర్యా రావు గారు, రాష్ట్ర సెక్రటరీ లిల్లీ ఫ్లోరెన్స్ గారు, హాకీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుంకరి పరమేశ్వర్ గారు, అల్తాఫ్ కోచ్ కార్తిక్ సింగ్ ఠాకూర్ ని మరియు క్రీడాకారులను మనస్ఫూర్తిగా అభినందించారు...



## మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వం జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

*మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మధ్యాహ్న భోజన పథకాన్ని హనుమకొండ జిల్లాలోని నాలుగు మండలాలలో అక్షయపాత్రకు ఇవ్వాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు హనుమకొండ డిఈఓ వాసంతి ఈరోజు సిఐటియు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులకు జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారితో చర్చించి అమలు కాకుండా చర్యలు తీసుకుంటామని, కార్మికులు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వండి పెట్టాలని సూచించారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని హనుమకొండ జిల్లాలో ప్రవేశపెట్టాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత పది రోజులుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు చేసిన ఫలితంగా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం సంతోషకరమని ఆయన తెలిపారు. 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మికులకు వండి పెడుతున్న కార్మికులకు పని భద్రత కల్పించి ముఖ్యమంత్రి గారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 18 వేల రూపాయల వేతనాన్ని తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ కోరారురు. సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని జిల్లా విద్యాశాఖ అధికారి హనుమకొండ కార్యాలయం ముందు ఆరు గంటలపాటు ధర్నా చేయడం జరిగింది. అక్షయపాత్రకు ఇవ్వకూడదనే పోరాటానికి మద్దతు తెలిపి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి ధన్యవాదాలు.. ధర్నా చేస్తున్న ప్రతినిధులతో ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు చర్చలు జరిపిన డిఈఓ అక్షయపాత్రకు ఇవ్వొద్దని ఆలోచనను వెనక్కు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా అక్షయపాత్రను అమలు చేయొద్దని చెప్పారని ఈ సందర్భంగా సిఐటియు ప్రతినిధులకు తెలిపారు. ఈ ధర్నాలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నిడిగొండ రజిత, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. సమ్మక్క, నాయకులు కవిత, సరిత, విజయ, పర్వీన్, వసుంధర, లక్ష్మి, కరుణ, లావణ్య, అరుణ, దీపిక, మమత, అనిత, సంధ్య, లలిత, లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గ్రామసభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

*ఐనవోలు, ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని తాజా మాజీ సర్పంచ్ కంజర్ల రమేష్, మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లం సోమయ్య మరి కొందరు కోరుతూ గ్రామ పంచాతీ కార్యదర్శి నిర్మల్ కు మార్ కి విన తి పత్రం అందజేశారు. సోమవారం కక్కిరాలపల్లి గ్రామపంచాయతీ కా ర్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆ ధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా మాజీ సర్పంచ్ కంజర్ల ర మేష్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభ లో చర్చించిన తర్వాతే ఎంపిక చేయాలన్నారు. గత ప్రభుత్వ హ యాంలో గ్రామ సభ నిర్వహించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధి దారులను ఎంపిక చేసి అట్టి జా బితాను నోటీసు బోర్డుపై పెట్టి అభ్యంతరల స్వీకరణ తర్వాతే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా పాలన గ్రామసభ పెట్టినప్పుడు ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఎందుకు గ్రామసభలు పెట్టారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కె.కుమారస్వామి, సోమయ్య, ఆరూరి బిక్షపతి, పి.యాదగిరి, నర్సింగం, నిమ్మాని వెంకటేశ్వ రరావు, ఆరూరి ఏలియా, పొన్నం రాజు, కంజర్ల నాగ రాజు, ఆర్.కృష్ణ, కంజర్ల ధర్మ తేజ, ఆరూరి బాబు తదితరులు ఉన్నా రు.



## నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలకు అనుమతిలుస్తున్న డీఈవో వాసంతి పై చర్యలు తీసుకోవాలి

**హనంకొండ పి డి ఎస్ యు జిల్లా కార్యవర్గం**

*మే 19, ప్రభాతవార్త, సుబేదారి :*

హనంకొండ కలెక్టర్ ఆఫీసులో పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ గారికి హనంకొండ డిఇఓ వాసంతి గారి పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ హసన్పర్తి పరిధిలో డిఇఓ వాసంతి గారు రీజోనన్స్ పబ్లిక్ స్కూల్ పేరుతో ఓపెనింగ్ పర్మిషన్ అనుమతి ఇచ్చారు అని అన్నారు. హై స్కూల్ పేరుతో ఇవ్వాల్సిన అనుమతి పబ్లిక్ స్కూల్ పేరుతో ఇచ్చారన్నారు. అంతేకాకుండా నిబంధనలకు భిన్నంగా ఉన్న కూడా డిఇఓ అనుమతులు ఇచ్చారని ఈ విషయమై మేము డి ఈ ఓ ని కలిసి అడుగుతే నా ఇష్టం అని దురుసుగా సమాధానం ఇచ్చింది. నా మీద అనేక ఎంక్వయిరీలు పెండింగ్లో ఉన్నాయని నేను మీకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పింది. తక్షణం రీజోనన్స్ పబ్లిక్ స్కూల్ పేరుతో ఇచ్చిన అనుమతులను రద్దుచేసి డీఈవో వాసంతి పైన చర్యలు తీసుకోవాలని డీఈవో వాసంతి ఇచ్చిన రికగ్నైజేషన్ అన్ని పాఠశాలలపై విచారణ జరిపి ఆమెపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు హనంకొండ కార్యవర్గం గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమానికి నాయకులు ముషరాఫ్, శంకర్. గణేష్, నాని ఇతరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన బ్లూ కోర్టు కానిస్టేబుల్.!

**కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

**తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారిని తల్లి చెంతకు చేర్చిన బ్లూకోర్టు పోలీసులు**

*భూపాలపల్లి రూరల్, మే 19, ప్రభాతవార్త*





జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా కూలి పని చేసుకుంటూ చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన రోషన్ నేహ దంపతులు జీవనాన్ని సాగిస్తున్నారు. వారికి హర్షిక అనే నాలుగేళ్ల కూతురు ఉంది. ఆ చిన్నారితో కలిసి రోజువారి పనుల్లో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు భూపాలపల్లి పట్టణంలో పైలట్ కాలనీలో కూలి పనికి వెళ్లారు. తల్లిదండ్రులు పనిలో నిమగ్నమై ఉన్న క్రమంలో వారి కుమార్తె అక్కడి నుంచి ఎక్కడికో వెళ్లిపోయింది. పని పరిసర ప్రాంతాల్లో ఆ చిన్నారి కోసం వెతికినప్పటికీ ఎక్కడ దొరకలేదు దీంతో తల్లిదండ్రులు డయల్ 100 కు ఫోన్ చేసి తమ కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు దీంతో వెంటనే స్పందించిన భూపాలపల్లి బ్లూ కోర్టు కానిస్టేబుల్ సుధీర్ తో పాటు మరో కానిస్టేబుల్ ఇరువురు భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీ, యాదవ కాలనీ, జవహర్ నగర్ కాలనీలో కలియతిరుగగా.. కోర్టు సమీపంలో ఆ చిన్నారి తారసపడింది. దీంతో ఆ చిన్నారిని తీసుకెళ్లి తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమార్తె గంట పాటు కనిపించకుండా ఒకేసారి కాన రావడంతో వారి తల్లిదండ్రులు అన్నింటి పర్యంతమయ్యారు. పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం 40 ఏళ్ల అనంతరం అపూర్వ కలయిక

*గణపురం మే 19 ప్రభాతవార్త*



40 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ లో 19851986 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.సమావేశానికి ముందుగా వందేమాతరం తో ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన గురువు లచే నిర్వహించారు. ఈ సందర్భంగాగురువులను సన్మానించి విద్యార్థులందరూ 40 సంవత్సరాల క్రితం చదివిన స్మృతులు నెమరూ వేసుకున్నారు ఈ కార్యక్రమానికి ప్రొబెల్ మోడల్ హై స్కూల్ డైరెక్టర్ ఎల్ యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా మారగాని శ్రీనివాస్ గౌడ్ యంసారీ రాజన్న ముల్కనూరు రవి మిరియాల రత్నయ్య ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు, గురువులు వారి పరిచయాలు వారి కుటుంబ జీవనం భవిష్యత్తు గురించి చర్చించుకున్నారు.

## పుష్కర స్నానమాచరించిన హైకోర్టు న్యాయమూర్తి

*కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త*



హైకోర్టు న్యాయ మూర్తి నందికొండ నరసింగారావు సోమవారం కాళేశ్వరం త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి న్యాయమూర్తి అఖిల, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు సరస్వతి మాత చిత్రపటాన్ని అందజేశారు.

## ముందుకు సాగని ధాన్యం కొనుగోలు

**ప్రైవేటుకు తరలిస్తున్న రైతులు**

*మల్హార్ రావు, మే 19, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు మందకోడిగా సాగుతున్నాయి. ఒకవైపు అకాల వర్షాలతో భయం భయంగా గడుపుతున్న రైతులకు ధాన్యం కాంటాలు కాకపోవడం కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో సెంటర్ నిర్వాహకులను రైతులు పలుమార్లు అడిగితే గన్ని సంచులు లేవని, లారీలు రావడంలేదని సెంటర్ నిర్వాహకులు సాకులు చెబుతున్నారు. దీంతో విసుకు చెందిన పలువురు రైతులు సోమవారం ట్రాక్టర్లలో నింపుకొని మంథని మరియు ఇతర ప్రాంతాలలోని ప్రవేటు మిల్లర్లకు మరియు వ్యాపారస్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, ఆరు కాలాలు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించక అందిన కాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సజావుగా కొనుగోలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు.

## నేడు తాడిచెర్లలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్న కేసారపు రవి**

*మల్హార్ రావు, మే 19, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి తెలిపారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని భూ నిర్వాసిత ప్రజలు మరియు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటీవలే తాడిచర్ల గ్రామంలో కొందరి అకాల మరణం తనను తీవ్రంగా బాధించింది అనికుటుంబం ఒక వ్యక్తిని కోల్పోతే ఆ బాధ ఏంటో ఆ కుటుంబాన్ని మాత్రమే తెలుసు, మరెవరు కూడా అనారోగ్యంతో అకాల మరణం చెందకూడదనే ఉద్దేశంతో తాడిచర్ల గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గత ఏడు సంవత్సరాలుగా బొగ్గు వెలికితీత కోసం చేస్తున్న బ్లాస్టింగ్ వలన కాలుష్యమైన గాలిని పిలుస్తూ జీవిస్తున్నాము. ఇప్పుడు అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రవి కోరారు.

## పుట్ట మధు అసత్య ఆరోపణలు మానుకోవాలి

**టిఆర్ఎస్ పార్టీకి గడ్డం వంశీకి సంబంధం ఏంటో ప్రజలకు వివరించాలి...!?**

**కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు**

*కాటారం, మే 19, ప్రభాతవార్త*



పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రోటోకాల్ అంశంపై పెద్ద పెల్లి మాజీ జడ్పీ చైర్మన్, టిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల నాయకులు భూపెల్లి రాజు తెలిపారు. ఆదివారం పెద్దపెల్లి మాజీ మాజీ జెడ్పీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశికి టిఆర్ఎస్ పార్టీకి సంబంధం ఏంటి అని, ప్రతిసారి గడ్డం వంశికి మద్దతుగా రావడానికి కారణాలేంటని, ఫ్లెక్సీలలో ఫోటో పెట్టే విషయాలలో సంబంధిత అధికారులకు సంబంధం ఉంటుందన్నారు. మంత్రులకు సంబంధం ఏంటని, రాజకీయ లబ్ధి పొందడానికి ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, గడిచిన గత పది సంవత్సరాల కాలంలో దళితులకు నిజమైన అన్యాయం జరిగిందన్నారు. భూపాలపల్లి జయశంకర్ జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని ఆమె పదవి కాలం మొత్తం రాజకీయ వివక్షకు గురైందన్నారు. ఫ్లెక్సీలలో ఫోటో పెట్టకుండా అధికారిక కార్యక్రమాలకు పిలవకుండా మూడు మండలాలకే పరిమితం చేయడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయం గురించి ఆ రోజున పెద్దలందరూ నోరు మూసుకొని ఉన్నారు తప్ప ఎవరు మాట్లాడలేదన్నారు. అది దళితులకు జరిగిన అన్యాయం కాదా అని ప్రశ్నించారు. వంశి గెలిచిన నాటినుండి ఏ కార్యకర్తకు అందుబాటులో లేడని, మంథని నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఏ ఒక్క కార్యకర్తకు కూడా ఇంటిమేషన్ లేకుండా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వెంబడేసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఇది దేనికి సంకేతం అని, వంశీకి అన్యాయం జరుగుతే వంశి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలి కానీ టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎందుకు చెప్పున్నాడన్నారు. ముమ్మాటికి ఇది కుట్రగానే భావిస్తూ కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి టిఆర్ఎస్ పార్టీ గడ్డం వంశి కుటిల రాజకీయం ఎత్తుగడలను ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా గడ్డం వంశికి టిఆర్ఎస్ పార్టీకి ఉన్న సంబంధమేమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పుట్ట మధుపై విమర్శలు చేయడం విడ్డూరం

**బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్**

*కాటారం, మే 19, ప్రభాతవార్త*



దళిత యువ ఎంపీకి గడ్డం వంశీకీ అవమానం జరిగితే దళితులుగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను నిలదీయాల్సింది పోయి పుట్ట మధు మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్ అన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ఒక ఎంపీగా గెలిచిన వ్యక్తికి నియోజకవర్గంలో ప్రోటోకాల్ ఇవ్వకుండా, అవమానాలకు గురి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులకు కనీసం ఎందుకు ప్రోటోకాల్ ఇవ్వడం లేదు అని అడిగే స్వాతంత్రం లేదంటే ఈ నియోజకవర్గంలో రాజ్యాంగం ఎంత వర్ధిల్లుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు.పుట్ట మధు మీద కుట్రపూరితంగా ఎన్ని ఆరోపణలు చేసినా అవి ఆరోపణలగానే మిగిలిపోయాయి తప్ప ఒక్కటి కూడా నిరూపించలేకపోయారన్నారు. కానీ ప్రజలను నమ్మించి పుట్ట మధు మీద అబద్ధాలు ప్రచారం చేయడం మాత్రం సక్సెస్ అయ్యారన్నారు.మా కాంగ్రెస్ పార్టీ ఎంపీ గురించి మీకెందుకు అని అడుగుతున్నా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి ఉందా మంథని నియోజకవర్గంలో భారత రాజ్యాంగం ఖూనీ అవుతుంటే చూడలేక బి ఆర్ఎస్ పార్టీ పక్షాన దళిత ఎంపీకి మద్దతుగా మాట్లాడితే హర్షించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారంటే బానిసత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.మేము ఒకటే చెప్పుతున్నాం మా నాయకుడు పుట్ట మధు ఈ నియోజకవర్గంలో బహుజనులు అవమానపడితే పార్టీలు చూడరని, వాళ్లకోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు అన్న విషయాన్ని గుర్తు చేస్తున్నామన్నారు.ఇప్పటికైనా మీకు నిజంగా శ్రీధర్ బాబు స్వతంత్రం అనేది ఇస్తే భారత రాజ్యాంగంని గౌరవిస్తే ఎంపీ గడ్డం వంశీకృష్ణని ఈ నియోజకవర్గంలో గౌరవించాలని చెప్పాలని, అంతేగాని హక్కుల కోసం మాట్లాడే పుట్ట మధు లాంటి వాళ్లపై విమర్శలు చేస్తే ఈ సమాజం హర్షించదన్నారు.శ్రీధర్ బాబుకి 31380 వేల ఓట్లు మెజారిటీ వస్తే గడ్డం వంశీకృష్ణకు 55 వేల పైచిలుకు ఓట్లు పడ్డాయి అంటే ఈ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీలో శ్రీధర్ బాబు కన్నా గడ్డం వంశీకృష్ణకే ప్రాధాన్యం ఇచ్చారు అని అర్థమవుతుందన్నారు.

# ఫీజుల దిగులు లేదు.. చదువుల ఒత్తిడి లేదు!!

## మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి !!

## ఫ్లెక్సీలు, కరపత్రాలతో ఉపాధ్యాయుల ప్రచారం..!!

## ఉచితంగా దుస్తులు పుస్తకాలు

*(పరకాల ప్రభాత వార్త)*

ఏ విద్య సంస్థకు వెళ్లినా... విద్య నేర్చుకోవాలి అంటే ప్రస్తుత పరిస్థితుల్లో విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు తరగతులు బోధించుటకు ట్యూషన్ ఫీజ్ అని, యూనిఫామ్ ఫీజు అని, విద్యార్థులు రావాణా చేయుటకు ఆటో చార్జీలు, బస్సు చార్జీలు అని, ప్రత్యేకమైన క్రీడలు నేర్చుకుంటే క్రీడలకు ఒక్కొక్క రకమైన క్రీడకు ఒక్కొక్క రకమైన ఫీజు, పుస్తకాలకు ఫీజులు, ఇలా ఫీజుల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుంచి లాగుతుంటే.. ప్రభుత్వ పాఠశాలలు దానికి వ్యతిరేకంగా అన్ని ఉచితంగానే నాణ్యమైన విద్యను, క్రీడలను అందిస్తామని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రతీ గ్రామ, మండల స్థాయిలో ఫ్లెక్సీలతో కొందరు, కరపత్రాలతో మరికొందరు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుప్వాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరుతున్నారు. అనుభవజ్ఞులైన, పోటీ పరీక్షలలో నెగ్గిన ఉపాధ్యాయులచే విద్యాబోధన అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పట్టణంలోని పలు ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఒత్తిడి లేకుండా సరైన సక్రమమైన విద్యను ఉపాధ్యాయులు సరళంగా ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు అర్థమైయ్యే రీతిలో విద్యార్థులు పాఠ్యాంశాలు బోధిస్తారు. విద్యార్థులకు నిర్బంధించి విద్యను బోధించకుండా మానసికంగా ఉల్లాసంగా ఉండేలా పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు ఆడిస్తూ, తరగతి గదిలో చదువు నేర్పిస్తుంటారు. తద్వారా విద్యార్థుల్లో క్రీడలలో ఆడే సమయంలో ఉన్న పోటీ విధంగా తరగతి గదిలో చదువులో విద్యార్థులు పోటీ పడతారనిఉపాధ్యాయులు అంటున్నారు. తల్లిదండ్రులారా ఆలోచించండి.. ప్రభుత్య పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి.. అని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు, పోటీ ప్రపంచంలో బాధ్యతాయుతమైన, క్రమశిక్షణతో కూడిన పౌరునిగా ఎదగడం కోసం మీకు అతి దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి అని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరుతున్నారు. మీ డబ్బులు మీ దగ్గరే.. మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర.. అని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు, స్వచ్ఛమైన గాలి వెలుతురు, విశాలమైన తరగతి గదులలో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన క్రీడామైదానం, అన్ని రకాల ఆటలు ఆడించేందుకు ఫిజికల్ టీచర్లు, గ్రంథాలయం, రీడింగ్ కార్నర్స్, ఒత్తిడి లేని చదువు, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసే విధంగా చిత్ర లేఖనం, పాటలు, నృత్యం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఫేర్ మొదలైన కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని ఉపాధ్యాయులు ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం రాగిజావా, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, ఆటలు, యోగా, కరాటే శిక్షణ, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లలను ప్రభుత్వ బడికి పంపించి బంగారు భవితకి బాటలు వేద్దాం.




## నేషనల్ ఓబీసీ హనుమకొండ,వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా తురాయి రజిని నియామకంచీ

*మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నేషనల్ ఓబీసీ హనుమకొండ వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా వరంగల్ బ్యాంక్ కాలనీకి చెందిన తురాయి రజిని ని నియమిస్తూ ఓ బి సి నేషనల్ కమిటీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి ్మ, నేషనల్ ఓబీసీ కమిటీ వైస్ చైర్పర్సన్ శ్రీనివాసచారి సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఓబీసీ ఇన్చార్జి గా నియమించడం పట్ల తురాయి రజిని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. హనం కొండ,వరంగల్ నియోజకవర్గం ఓబిసి ల బలోపేతానికి కృషి చేస్తూ తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఓబీసీ కమిటీ పెద్దలకు, హనుమకొండ, వరంగల్ నియోజకవర్గ ఓబిసి బంధుమిత్రులకు రజనీ కృతజ్ఞతలు తెలియజేశారు.



## వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను ఘనంగా పున ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

*మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వాసన్ ఐ కేర్ హాస్పిటల్ పేద ప్రజలకు మంచి సేవలాందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.హనుమకొండ లష్కర్ బజార్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను సోమవారం ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి పున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూవాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఏ ఎస్ జి ఎంటర్ప్రైజెస్ దేశంలోనే ప్రీమియర్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్ ను పున ప్రారంభం జరుపుకుంటోందని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్ల బృందానికి చీఫ్ సర్జన్ !! మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రతన్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అతాధు నిక సౌకరాలతో,అందుబాటు ధరల్లో అందరికీ కంటి సంరక్షణ సేవలను అందించే దిశగా పున ప్రారంభం జరుగుతుందన్నారు. వాసన్ ఐ కేర్, ఏ ఎస్ జి గ్రూప్, భారతదేశం అంతటా 83 నగరాల్లో 176కు పైగా బ్రాంచ్ ఉన్నవని దశాబ్దాలకు పైగా కృషి చేసిన వాసన్, నాణ్యత, విశ్వసనీయత, సంరక్షణతో పాటు ప్రతి ఒకరికిఅందుబాటులో వైద్యం ఇవ్వటానికి సరికొత్త సేవలతో ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ ప్రతిష్టాపన తెలంగాణలో అధునాతన, సౌకరవంతమైన కంటి సేవలను విస్తరించటానికి దృఢ సంకల్పం తో ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ ఆసుపత్రి లో వివిధ రకాల కంటి పరీక్షలుఇక్కడ గ్లౌ కోమా, లాసిక్, డయాబెటిక్ రెటినోపతి, ఆకుప్లాస్టిక్ సమస్యలు, కార్నియల్ అలర్ట్,,స్క్వింట్, న్యూరోఆప్తాల్ మాలజీ వంటి రోగాలనూ గుర్తించి, నయం చేయడంలో శిక్షణ పొందివైద్యులు ఉన్నారని తెలిపారు.ఈ పున ప్రారంభం సందర్భంగా వాసన్ ఐ కేర్ హాసిటల్ నందు ఈ నెల 25 తేదీన “బ్లూ డే“ నీ పురస్కరించుకొని 5000 రూపాయలు విలువ గల కంటి పరీక్షలు ఉచితంగా నిర్వ హిస్తునట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్,తోట పవన్, కల్లూరి పవన్, డాక్టర్ లు సర్దాన్ ఎండీ ఖాన్, రాజ్ కుమార్, వెంకట రామ నర్సయ్య, ప్రమీల, ఉదిత్ అజ్మని, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల మే 19 (ప్రభాత వార్త)*

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, హనుమాన్ దీక్ష స్వీకరించడం.. శ్రీరామ నామ జపంతో అంతా మంచి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీ భవాని కుంకు మేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం



స్వామివారికి పూజలు నిర్వహించారు. గర్భాలయంలోని శ్రీ పార్వతీ సమేత కుంకుమేశ్వర స్వామి వారికి దర్శించుకుని రుద్రాభిషేకం, నైవేద్యం మహా మంగళారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలధారుల భజన, పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హనుమాన్ దీక్ష స్వాములకు ఎమ్మెల్యే బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంజనేయ స్వామివారి పూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై ఆంజనేయ స్వామి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎమ్మెల్యే యశశ్విని రేడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మే 19*

నేడు రాయపర్తి మండలం,జగన్నాథపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల శంకుస్థాపన లో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు, గ్రామంలోకి వస్తున్న ఎమ్మెల్యే అధికారులు, స్థానిక నాయకులు,ప్రజలు,పూల గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు,విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల ముఖ్య నాయకులు నంగునూరి అశోక్ కుమార్శారద దంపతులు,ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి,మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రేడ్డి శాలువాలతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలందరికి నాణ్యమైన విధ్యుత్ అందిచడమే లక్ష ్యంగా!!మరియు హై ఓల్టేజ్ సమస్యను నివారించడానికి గ్రామంలో విధ్యుత్ ఉపకేంద్రాన్ని ఎర్పాటు చేస్తున్నామని ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు,త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు,సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు విద్యుత్ ఉపకేంద్రాని ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ ఉపకేంద్రం చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు,ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా ప్రభ్నుత్వ స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, యువత భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చానికి రాజీవ్ యువ వికాసం, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, మహిళ అభ్యర్థికి పెద్దపీఠ వేస్తూ మహాలక్షి ్మ పథకాలు దేశానికి ఆదర్శమని, నాయకులందరూ ప్రజలకు పథకాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు,ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగి ంచుకోవాలని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష ్యంగా పార్టీ శ్రేణులు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షుడు,మండల ముఖ్య నాయకులు, అధికారులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు ఎ పాల్గొన్నారు.



## పర్మిట్ లేని తుని ఆకు డిసీఎం సీజ్

*కొత్తగూడ మే 19 ప్రభాత వా*

కొత్తగూడ మండలంలోని రాంపూర్ గ్రామం నుండి రాత్రి అక్రమంగా తరలిస్తున్న తునికాకు డీసీఎంను టీఎస్ 26 టి ఏ 6369 పట్టుకున్న అటవీ శాఖ అధికారులు డీసీఎం లోడు చేస్తుండగా అటవీశాఖ అధికారులకు తెలియడంతో అడవిలో దాచిపెట్టడంతో ఎఫ్ డిఓ సమాచారం మేరకు బీట్ అధికారులు కొత్తగూడ రేంజి తరలించారు. దీని విలువ సుమారు మూడు లక్షల రూపాయల ఉంటున్నట్లు అధికారులు తెలిపారు.



# ఆదర్శనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

*ములుగు, మే 19, ప్రభాతవార్త :* ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జీవితాంతం పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాట పటిమను పెంచిన అధ్యయన శీలి కామ్రేడ్ సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ ములుగు మండల కార్యదర్శి గఫూర్ లు కొనియాడారు. పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేసిన యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం



పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. అగ్రకులంలో పుట్టినప్పటికీ వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు. నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యద్శివర్గ సభ్యులు పొదిల్ల చిట్టి బాబు జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి నాయకులు గుండెబోయిన రావిగౌడ్, కొర్ర రాజు, రత్నం ప్రవీణ్, కలువల రవీందర్, సాదు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*ప్రభాతవార్త ఏటూరునాగారం :*



మండల కేంద్రానికి చెందిన బాస రాములు అనారోగ్య కారణంగా ఆదివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బాస రాములు దహన సంస్కారాలకు 10,వేల రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా రాములు కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , తాడూరి రఘు, బాస పుల్లయ్య, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, గందే పేల్లి నర్సయ్య, కాళ్ల రామకృష్ణ, పర్వతాల ఎల్లయ్య, బాసాని శేఖర్, దేపాక శ్రీరామ్, కటుకూరి రాఖీ, దాసరి సమ్మయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది

## డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను కలిసిన తెలంగాణ ఉద్యమ నాయకులు పోమానాయక్

*ములుగు, మే 19, ప్రభాతవార్త :*



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు, రిటైర్డ్ లెక్చరర్ పోరిక పోమానాయక్ ఈరోజు ములుగులో కలుసుకున్నారు. అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా బలమైన వేదికను తయారుచేస్తున్న తన శిష్యుడు మొగుళ్ళ భద్రయ్యను అభినందించారు. చిరుసత్కారం చేసి దీవించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ భద్రయ్య తన గురువు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కొడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాము..

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజ సమ్మయ్య

*మల్హర్ రావు, మే 19, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజ సమ్మయ్య మరియు మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ మాట్లాడుతూ వంశీకృష్ణ ప్రోటోకాల్ విషయంలో ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదు, కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే పుష్కర ఉత్సవాల్లో టెండర్ తీసుకున్న సంస్థలు ఫ్లెక్సీలలో ఫోటోలు ఏర్పాటు చేయకపోతే మంత్రి శ్రీధర్ బాబు ను మరియు ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని హితవు పలికారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలని మాట్లాడే పుట్ట మధుకర్ టిఆర్ఎస్ పాలనలో దళిత జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని ప్రోటోకాల్ విషయంలో ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు, అడుగడుగునా అవమానాలకు గురిచేస్తూ నాడు ఐదు మండలాలలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి నీ పేరు పెట్టించుకున్నది నిజం కాదని, నామినేటెడ్ పదవుల్లో దళితులకు గిరిజనులకు ఇవ్వకపోగా అడిగినందుకు మహా ముత్తారం గిరిజన నాయకుని పై దాడి చేసింది నిజం కాదని ప్రశ్నించారు.నిత్యం ప్రజా సేవ చేస్తూ రాష్ట్ర మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీధర్ బాబును విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రవి,మాజీ గ్రామ అధ్యక్షులు వెంకన్న ,యువజన నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం పోరాడాలి

### కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కి ఘన నివాళి.

### సిపిఎం మండల కార్యదర్శి సోమ మలారెడ్డి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

కమ్యూనిస్టు యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పేదల పక్షపాతి, సిద్ధాంతకర్త ఆచరణావాది కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలు పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో కడారి నాగరాజు అధ్యక్షతన గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు హాజరై మాట్లాడుతూ, సుందరయ్య చిన్నతనం నుండి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,వ్యవసాయ కూలీల హక్కులు కోసం తన సొంత గ్రామంలో కులవివక్షకు అంటరానితనం వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమ పోరాటాలు చేశారన్నారు. ఆయన పోరాట ఫలితంగా నేడు వ్యవసాయ కార్మిక సంఘం శాఖ పశాఖలుగా, పెరిగి కమ్యూనిస్టు పార్టీని స్థాపించడం జరిగింది అన్నారు. సుందరయ్య ఆదర్శ ప్రియుడ అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలో నడవాలని అన్నారు. దేశంలో సమసమాజ నిర్మాణం కోసం సుందరయ్య చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త నడుచుకోవాలని అన్నారు. సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానపాడులో జన్మించాడని ఆయన తెలిపారు . స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించాడని సుందరయ్య చిన్నతనం నుండి సామాజిక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. నిరాడంబర జీవితం గడిపాడని పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి ఆదర్శ నాయకుడిగా నిలిచారని అన్నారు. పిల్లలు పుట్టకుండా దేశ ప్రజలే తన సొంత బిడ్డలుగా భావించిన మహనుభావుడని కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాడని కూలిరెట్లు పెంచాలని రైతుల సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత కిసాన్ సభ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ధనిక కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన యావత్ ఆస్తిని పేదలకు దానం చేశాడని అన్నారు .అలాంటి మహనీయుడి మార్గంలో నడవడమే ఆయనకు మనం అర్పించే నివాళి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ మండల కమిటీ సభ్యులు అంబాల మురళి,క్యాతం సూర్యనారాయణ, మడకం రాజు మంచాల కవిత,శాఖ కార్యదర్శి సువర్ణ , సులోచన, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మీ జవాన్లకు సంఘీభావంగా తిరంగా యాత్ర

### బిజెపి మండల అధ్యక్షులు రాయించు నాగరాజు

*ములుగు, మే 19, ప్రభాత వార్త :*

ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు,ప్రశంసలు తెలుపుతుందని బిజెపి ములుగు మండల అధ్యక్షులు రాయించు నాగరాజు అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మరియు మన ఐక్యత చాటడానికి,ఆపరేషన్ సిందూర్ని విజయవంతం చేసినందుకు ఆర్మీ జవాన్లకు సంఘీభావంగా ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం 20 వ తేదీన సాయంత్రం 5 గంటలకు తిరుమల టాకీసు నుండి తిరంగా యాత్ర నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి సకలజనులు,సబ్బండ వర్గాలు మరియు పార్టీలకు అతీతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా,దేశానికి మేమున్నామంటూ చాటి చెప్పే విధంగా కలిసి కట్టుగా ముందుకు పోదామని, సైనికులకు అండగా మనమందరం ఉన్నామని కోరుతూ ప్రతి ఒక్కరూ కూడా ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరుకుంటున్నామని నాగరాజు తెలిపారు.

## లక్ష్మీనారాయణ కుటుంబానికి లక్ష రూపాయలు అందజేత

*ములుగు, మే 19, ప్రభాతవార్త :*



పి ఆర్ టి యు సీనియర్ కార్యకర్త కీ.శే.కొర్నిబెల్లి లక్ష్మీనారాయణ కుటుంబానికి వారి ఇంటివద్ద తాడ్వాయి మండలం కామారంలో రాష్ట్ర శాఖ ఆదేశానుసారం ..లక్ష రూపాయల చెక్కును ములుగు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేం యాకూబ్ రెడ్డి,కోకిల శ్రీరంగం లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రమేశ్,ప్రభాకర్, చంద్రమౌళి,తాడ్వాయి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నారాయణ, భుజంగరావు, గోవిందరావుపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాగేశ్వర్ రావు, తులసీరామ్, వెంకటాపురం అధ్యక్షులు శ్రీనివాస్, కన్నాయిగూడెం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అంజయ్య, వేణుగోపాల్, వెంకటాపూర్ ప్రధాన కార్యదర్శి కమలాకర్,ములుగు ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, ఏటూరునాగారం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లాయిమ్, రంజిత్ కుమార్, జిల్లా బాధ్యులు ,ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

# నేటి నుండి ఉపాధ్యాయులకు రెండవ దశ శిక్షణ ప్రారంభం

## జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

ములుగు, మే 19, ప్రభాతవార్త :

పాఠశాల విద్యాశాఖ తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉపాధ్యాయులకు నిర్వహించనున్న టువంటి రెండవ దశ ఉపాధ్యాయ శిక్షణ కోసం ములుగు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు, రెండవ దశ ట్రైనింగ్ కి షెడ్యూల్ చేయబడినటువంటి ఉపాధ్యాయులు విధిగా మే 20 నుండి 24వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20వ తేదీ నుండి తెలుగు, హిందీ, ఫిజికల్ సైన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి యందు మరియు బయోసైన్స్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి యందు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని, అదేవిధంగా ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్ యందు మరియు ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మంగపేట మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యా యులకు జడ్పీహెచ్ఎస్ ఏటూరు నాగారం నందు శిక్షణ తరగతులు నిర్వహించబ డును. కావున ప్రతి ఒక్కరూ ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు విధిగా హాజరు కావాలని వారు అన్నారు. శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులకు భోజన వసతి ఏర్పాటు చేయబడుతుందని, ప్రతిరోజు



స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా అటెండెన్స్ టైం ఇన్ టైం అవుట్ వేయవలసి ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరి అటెండెన్స్ ఏ సమయానికి వచ్చారు.? ఏ సమయానికి వెళ్తున్నారు.? అనేది ఆప్ లో రికార్డ్ అవుతుంది మరియు ఏ ఒక్కరికి కూడా శిక్షణ నుండి మినహాయింపు లేదు. కావున ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శిక్షణకు హాజరుకావాలని తదనుగుణంగా డీడీవోలు తమ పరిధిలోని ఉపాధ్యాయులకు సమాచారం ఇస్తూ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. 20వ తేదీ నుండి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 18వ తేదీ రోజు సంబంధిత డీఆర్పీలు మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, డిఎస్ఓ, డి సి ఈ బి కార్యదర్శి, మండల విద్యాశాఖ అధికారులు, సెంటర్ ఇన్చార్జిలు మరియు కార్యాలయ సిబ్బందితో డీఈవో జూమ్ సమావేశం ద్వారా ఏర్పాట్లను పర్యవేక్షి స్తూ డి ఆర్ పి లకు పలు సూచనలు చేయడం జరిగింది. మరియు శిక్షణకు హాజరయ్యే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వారి సంబంధిత సబ్జెక్ట్ యొక్క ఆరు నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు వెంట తీసుకు రావాలని వారు అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు వారి యొక్క బోధన మెలకువలను మెరుగు పరుచుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో పాఠశాలలను బలోపేతం చేస్తూ 202526 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచుటకు కృషి చేయాలని డిఈఓ పిలుపునిచ్చారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ గారు విడుదల చేసిన షెడ్యూల్ అనుసరించి జూన్ 6వ తేదీ నుండి బడిబాట కార్యక్రమం నిర్వహించాలని, అప్పటివరకు ప్రతి శుక్రవారం పాఠశాల స్థాయిలో తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి అనంతరం గ్రామస్థాయిలో బడిబాట నిర్వహించాలని వారు అన్నారు.

# గోదావరి జలలను మైదాన ప్రాంతానికి తరలించుకు పోతే ఊరుకునే ప్రసక్తే లేదు

## బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత

ఏటూరునాగారం రూరల్,మే 19, ప్రభాత వార్త.

మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ ములుగు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల రైతులకు సాగు నీరు త్రాగు నీరు ఇవ్వకుండా గోదావరి జలలను మైదాన ప్రాంతాలకు తరలించుకొని పోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత అన్నారు. అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రజాసంఘాల కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలోచించండి పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం ప్రాంతాలను ఎడారిగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నా ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు మాట్లాడక పోవడం బాధాకరమని అన్నారు. అదేవిదంగా మంత్రి ఏజెన్సీ ప్రాంతాన్ని ఎడారిగా మార్చడం కోసం భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి మైదాన ప్రాంతా రైతులకు సాగు నీరు, త్రాగు నీరు అందక పోవడం వలన స్థానిక రైతులు తరతరాలుగా అన్యాయానికి గురి అవుతున్నారు. కాబట్టి రామప్ప లక్నవరం చెరువులు నింపడం కోసం గోదావరి పై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి ములుగు ప్రాంత రైతులకు నీళ్ల ఇవ్వాలని భారీ నీటి పారుదల శాఖమంత్రి ని కలిసి విజ్ఞపతి చేశారు కాని, ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం ఏజెన్సీ ప్రాంత రైతులకు సాగు నీరు త్రాగు నీరు కావాలని కోరక పోవడానికి ప్రధాన కారణం ఏమిటో ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల రైతులపై పక్షపాత ధోరణి ఎందుకో చెప్పాలని అన్నారు. అదేవిదంగా మంత్రి ప్రతిపాదన చేసిన చెరువులు రామప్ప నుండి లక్నవరం చెరువుకు నీటిని తరలించడం దేవాదుల పైపులైన్ ద్వారా ఇంచం చెరువు కు గోదావరి నీటిని లిఫ్ట్ చెయ్యాలని రామప్ప చెరువు నుండి పొట్ల పురం లిఫ్ట్ ఇరిగేషన్ 5000వేల ఎకరాలు 5గ్రామాల రైతులకు సాగు నీరు, త్రాగు నీరు అందించవచ్చు అని వివరంచి, డిబిఎం జకారం చెరువుకు నీళ్ల మల్లించి జకారం రైతులకు సాగు నీరు, త్రాగు నీరు అందించి మైదాన ప్రాంత రైతులని అభివృద్ధి చెయ్యొచ్చు అని కోరారు కానీ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా



ఏటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం ఆదివాసీ దళిత బహుజన రైతులు తర తరాలుగా నష్టపోతున్నారని కాని ఈ ప్రాంతాల్లో ఉన్నా చెరువులను నింపడానికి పైపు లైన్ కావాలని ఎందుకు కోరలేదో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ఒక్కసారి ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ మేధావులు ఆలోచించండి మైదాన ప్రాంతం లోని 5గ్రామాల రైతులు 5000ఎకరాల భూమికి సాగు నీరు అందలేదని బాధపడుతున్నా మంత్రి కి ఏజెన్సీ ప్రాంతం లోని మండలాలైనా ఏటూరునాగారం, తాడ్వాయి మంగపేట, కన్నాయిగూడెం మండలలోని 72 గ్రామాల రైతులు సాగు త్రాగు నీరు లేక లక్ష ఎకరాల భూమి సాగు చెయ్యకుండా భూములు బీడు పోతున్నా ఎమ్మెల్యేగా మంత్రిగా ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ములుగు ఎమ్మెల్యే తెలంగాణ పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి గోదావరి జలాలు ఏజెన్సీ ప్రాంత రైతులకు ఇవ్వకుండా మైదాన ప్రాంత రైతులకు నీళ్లు తరలించుకు పోతే ఊరుకునే ప్రసక్తే లేదని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత అన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని నల్లగుంట గ్రామంలో సోమవారం స్థానిక ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించగా.. ఈ దాడుల్లో గ్రామానికి చెందిన పోరిక రాధ కు సంబంధించిన 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 5 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో ఎవరైనా గుడుంబా తయారీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారు చేసి తమ పరిసర గ్రామాల పేద కుటుంబాల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని సూచించారు. జీవనోపాధి పొందేందుకు అనేక మార్గాలు ఉంటాయని హితవు పలికారు. ఈ దాడిలో పోలీసు సిబ్బందిలు పాల్గొన్నారు.






# ఎంపీ వంశీకృష్ణ ప్రోటోకాల్ అంశం ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదు

## గతంలో జక్కు శ్రీహర్షిని ప్రోటోకాల్ విషయంలో పుట్ట మధు ఎందుకు పట్టించుకోలేదు..!?

## పుట్ట మధు రాజ్యాంగం గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది..

## కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాటారం, మే 19, ప్రభాతవార్త



పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రోటోకాల్ అంశంపై ఆదివారం పుట్ట మధు, టిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య తెలిపారు...సోమవారం కాటారం మండలకేంద్రంలో మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ..సమ్మయ్య పాల్గొన్నారు...ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ..వంశీకృష్ణ ప్రోటోకాల్ విషయంలో ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదని, కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే పుష్కర ఉత్సవాల్లో టెండర్ తీసుకున్న సంస్థలు ఫ్లెక్సీలలో ఫోటోలు ఏర్పాటు చేయకపోతే మంత్రి శ్రీధర్ బాబుని, మరియు ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని హితవు పలుకుతున్నామన్నారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలని మాట్లాడే పుట్ట మధుకర్ టిఆర్ఎస్ పాలనలో దళిత జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని ప్రోటోకాల్ విషయంలో ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నిస్తున్నామన్నారు. అడుగడుగునా అవమానాలకు గురిచేస్తూ నాడు ఐదు మండలాలలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి నీ పేరు పెట్టించుకున్నది నిజం కాదని అడుగుతున్నామన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఆరు మండలాలలో కనీసం ప్రోటోకాల్, ఫోటో, క్యాంప్ ఆఫీస్ లేకుండా చేసిన మీ నాయకులను ఎందుకు ప్రశ్నించలేదని అడుగుతున్నామన్నారు. కేసిఆర్, కేటీఆర్ మీకు అపాయింట్మెంట్ ఇయ్యనప్పుడు భారత రాజ్యాంగం గుర్తు రాలేదా అని ప్రశ్నిస్తున్నామన్నారు. గోదావరిఖని సమావేశంలో వేదిక పైకి పిలవకపోతే వేదిక కింద కూర్చున్నప్పుడు ప్రోటోకాల్ గుర్తు రాలేదని అడుగుతున్నామన్నారు. నా పేరు పలుకుతలేరని అడిగే ముందు మీ గత చరిత్ర తెలుసుకోవాలని కోరుతున్నామన్నారు. రాజ్యాంగబద్ధంగా న్యాయ వాదులైన వామన్ రావు దంపతులను అత్యంత కిరాతకంగా హత్య చేసి పోలీసులు అరెస్టు చేస్తారని పారిపోయిన నాయకుడిని రాజ్యాంగం గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. నామినేటెడ్ పదవుల్లో దళితులకు, గిరిజనులకు ఇవ్వకపోగా అడిగినందుకు మహాముత్తారం గిరిజన నాయకునిపై దాడి చేసింది నిజం కాదన అని అడుగుతున్నామన్నారు. మంథని నియోజకవర్గంలో కవిరాజు, మంథని మధుకర్, రేవెల్లి రాజబాబు, లింగయ్య, లాంటి అనేకమంది దళిత, గిరిజన, ఆదివాసీల మీద అరాచకాలు జరిగినప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదని అడుగుతున్నట్లు ప్రశ్నించారు. పుష్కరాల విజయవంతానికి అధికార యంత్రాంగం అంతా కృషి చేస్తుంటే, భక్తులంతా క్షేమంగా వెళ్లి పుష్కర స్నానం దర్శనాలు చేసుకొని వస్తుంటే, ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎంపీపై ప్రేమ ఎందుకో తెలపాలని కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల రక్తం, చెమట చుక్కలతో గెలిచిన ఎంపీ ఏ ఒక్కరోజు సామాన్యులకు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకున్నా, కాక పై ఉన్న గౌరవంతో అభిమానించుకుంటున్నామన్నారు. మేము కట్టే ప్రతి ఫ్లెక్సీలో, ప్రతి కార్యక్రమంలో వారి పేరు పెట్టి, ఫోటో పెట్టి గౌరవించుకుంటున్న సంగతి తెలుసుకోవాలని కోరుతున్నామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం, పదవి పోయినంక గుర్తుకు వస్తుందన్నారు.40 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలంతా శ్రీధర్ బాబుని ఆదర్శంగా ఆదరిస్తున్నారు అంటే అర్థం చేసుకొని రాజకీయాల నుండి తప్పుకోవాలని కోరుతున్నామన్నారు.ఈ సమావేశంలో ధన్వాడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బిరెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

**-జిల్లా పౌరసరఫరాల**

**శాఖ అధికారి ప్రేమ్‌కుమార్**

**మరిపెడ,మే19,(ప్రభాతవార్త):**

రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఏ.ప్రేమ్‌కుమార్ రైతులకు భరోసా కల్పించారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మండలంలోని గత రబీ సీజన్ 2023-2024లో 6346మెట్రిక్ టన్నులు కాగా, ఈ రబీ సీజన్‌లో 2024-2025లో ఇప్పటి వరకు అత్యధికంగా 35,571మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలింపు జరిగిందన్నారు. యాసంగి 2024-25కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని



సేకరించడం జరిగిందన్నారు. గత రబీ సీజన్‌తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ నాలుగింతలు పెరిగిందని జిల్లాలో ఇప్పటి వరకు 75శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందన్నారు. జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18మండలాల తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గెనె సంచుల పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు దాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్య లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు వాతావరణంలోని మార్పులను గమనిస్తూ అప్రమత్తం చేస్తున్నామని ఇంకా 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని దానికి అనుగుణంగా 56వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందన్నారు. కొన్నిచోట్లు కొనుగోలు కేంద్రాల నిర్వహకుల నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని వారిపై దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 239ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి విజయవంతంగా లక్ష్యం పూర్తిచేసి 74కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా ముగించడం జరిగిందని, మిగిలిన కేంద్రాల్లో త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేపట్టి లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దారు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మీ వెంట మేమున్నాం

**తిరంగా యాత్రలో**

**ఎంపీ ఈటల రాజేందర్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మీ వెంట మేమున్నాం అని సైనికులకు తెలియజేయడానికి తిరంగా కార్యక్రమం నిర్వహించినట్లు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. సోమవారం సాయంత్రం బిజెపి జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ వీర విజయాన్ని స్మరించుకుంటు, మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ, జనగామ రైల్వేస్టేషన్ నుండి జాతీయ జెండాలు బ్యానర్ పట్టుకొని ర్యాలీగా నెహ్రూపార్కు నుండి చౌరస్తా పోలీస్ కంట్రోల్ రూమ్ పక్కన ఏర్పాట్ చేసిన స్టేజి వద్దకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ సభలో మాట్లాడుతూ సైనికుల ఆత్మస్థైర్యం ఇవ్వడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మోడీ ప్రధానమంత్రి 3వసారి అయ్యాక, భారత దేశం ప్రపంచంలో మొదటి స్థానానికి ఎగబాకుతుందన్నారు. మోడీ



భారతదేశం ను 5వ ఆర్థిక వ్యవస్థ గా తయ్యారు చేయడం వల్ల శత్రు దేశాలు జీర్ణించుకోలేక పోతున్నారని,మోడీ ప్రధానమంత్రి అయ్యాక, 120 ఏళ్లగా మూల పడ్డ ఎరువుల కేంద్రాన్ని ప్రారంభించామన్నారు.కాజీపేట రైల్వేస్టేషన్ కు కోచ్ ఫ్యాక్టరీ రాబోతుందని,జనగామ రైల్వేస్టేషన్ ను 26 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.పాకిస్తాన్ లో 100 రూ"ల పిండి కొనడానికి కూడా డబ్బులు లెవ్వు అని, జమ్మూకాశ్మీర్ లో రక్తం చిందని రోజులు లెవ్వు, కానీ దానిని ఒక సుందరమైన ప్రాంతంగా తయ్యారు చేస్తే ఓర్వలేక బట్టలు విప్పించి, భార్యల ముందే చంపారన్నారు. భరతమాత నుదిటి మీద తిలకం తుడిచిన వారిని మట్టి పెట్టడం కోసం ఆపరేషన్ సిందూర్ పేరు పెట్టారన్నారు.అమెరికా ట్రంప్ విషయంలో చాలా మంది తప్పుడు ప్రచారం చేశారు. కానీ మోడీ బయపడలేదనీ,ప్రపంచంలో విశ్వగురువు స్థానానికి ముందుకు తీసుకుని వెళ్తున్నాడు మన మోడీ అన్నారు. దీనితో పాకిస్తాన్ కు అండగా ఉన్నవారి రంగు బయటపడిందనీ,ఎప్పుడు యుద్ధమే ఉంటుంది కానీ, అవసరం వచ్చినప్పుడు మాత్రమే భారతదేశం యుద్ధం చేస్తుందన్నారు.లక్షల మంది త్యాగాల ఫలితంగా వచ్చింది ఈ మూడు రంగుల జెండానే అని ఈ జెండా కోసం పనిచేసే వారి కోసం మీ వెంట మేము ఉన్నాము అని సైనికులకు తెలియజేయడనికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ఇన్చార్జ్ నంద రెడ్డి, మాజీ ఎంపీ గుండె విజయ రామారావు, బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి, ఊడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య, బిజెపి ఆర్ఎస్ఎస్ వీపీస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి

గార్ల, మే19 (ప్రభాతవార్త):

దేశంలో కష్టజీవుల కోసం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణాలకు తన జీవితాన్ని త్యాగం చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నిస్వార్థ రాజకీయ, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మహోన్నత నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తిని భావి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు అన్నారు. సిపిఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఆయన స్థూపంవద్ద, పినిరెడ్డిగూడెం, బుద్ధారం తదితర గ్రామాలలో సోమవారం ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సుందరయ్య స్థూపంవద్ద మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించి, చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేశారని, కమ్యూనిస్టుగాంధీగా పిలవబడే సుందరయ్య సుసంపన్న వర్గంలో పుట్టి కూడ సామాన్య జీవితాన్ని గడుపుతు సాయుధ పోరాట రథసారథిగా లక్షల ఎకరాల భూములను పంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. పినిరెడ్డిగూడెంలో తెలంగాణ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి, బుద్ధారం గ్రామంలో బట్టు లక్ష్మయ్య,ల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేసి ఘనంగా నివాళ్ళు అర్పించి ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మండల నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, బొబ్బ ఉపేందర్‌రెడ్డి, చింతా ఎల్లయ్య, సిహెచ్ మౌనిక, బాగం లోకేశ్వరావు, అలవాల రామకృష్ణ, షేక్ మౌలానా, లల్లూ, గుండేటి వీరభద్రం, మల్లయ్య, సర్వాన్, ప్రవీణ్, ఇస్తారి, సంగు నాగేందపవన్‌కుమార్, వంగూరి కొండయ్య, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి నక్కాసైదులు, గుంటి శ్రీను, గౌనివాణి, మోహన్, సిపిఎం కార్యకర్తలు, సానుభూతి పరులు, తదితరులున్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

**-రైతులు విత్తనచేసి విత్తితే మేలైన పంటలు**

*దుగ్గొండి, మే 19, (ప్రభాతవార్త*



రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సంతోష్‌కుమార్ సౌజన్య అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు యూరియా వినియోగం తగ్గించాలన్నారు. అధికంగా యూరియా వినియోగం వల్ల నేల సారం కోల్పోతుందన్నారు. నీటి వనరులు కలుషితం అవుతుందన్నారు. పంట కాలం పెరగడం పురుగు ఉధృతి అధికంగా ఉండటం మొక్కలు పొడవుగా పెరిగి గాలి బలంగా వచ్చినప్పుడు మొక్కలు నేలవాలడం జరుగుతుందన్నారు. క్రిమి సంహారకాల వల్ల సాగు ఖర్చు అధికంగా అవుతుందన్నారు. ఎర్రపంటల్లో లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలన్నారు. రైతులు పంట మార్పిడి తప్పకుండా చేసుకోవాలన్నారు. పప్పు ధాన్యాల పంటలు వేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు రశీదులు తప్పకుండా తీసుకోవాలన్నారు. పంట అవశేషాలను తగల పెట్టవద్దన్నారు. భూమిలో కలుపుకోవడం ద్వారా భూసారం పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ దామోదర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మాధవి, ఏఈవోలు వైజయంతి, హనుమంతు, విద్యార్థులు ఆదిత్య, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 37.**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.సంపత్ రావు.**

*ములుగు, మే 19, (ప్రభాతవార్త :*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించామని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని,ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10, గృహ నిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసిపరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారితుల రవి, సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్, డి సి ఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా కామ్రేడ్ శనిగరపు.రాజ్ కుమార్....సహాయ కార్యదర్శిగా మర్రి విజయ్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలకేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ 10వ సభ లో భాగంగా శనివారం రోజున మండల కేంద్రములో బహిరంగ సభ లో భాగంగా సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు .చాడా వెంకట్ రెడ్డి సమావేశం అనంతరం.. సీపీఐ మండల కమిటీ వెయ్యగా మండల కార్యదర్శిగా శనిగరపు రాజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నికకాగ. సహాయ కార్యదర్శిగా మర్రి విజయ్.నీ ఏన్నుకున్నట్లు మాజీ కార్యదర్శి ఉ ఊట్కూరి.రాములు అన్నారు వారితో పాటు కోశాధికారిగా.మరి పెళ్లి.తిరుమల తో పాటు 29 మంది మండల కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారన్నారు ఈ సందర్భంగా నూతన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లడుతూ కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్త నుండి ఎదుగుతూ.పార్టీ నిర్ణయాలకు తూచా తప్పకుండా అమలు చేస్తూ ఎదిగిన రాజ్ కుమార్ ను భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు ఏకగ్రీవంగా.మహాసభలో పలు అంశాలపై చర్చ జరిపి నిర్ణయాలు తీసుకోనడం జరిగిందనీ అన్నారు ఈతీర్మానాలు.వాటిలో 1.అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి ఆయకట్టు చివరి గ్రామాలకు రైతులకు నీరు అందించా లీ 2..అరులై న వారికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్స్.ఆసరా పింఛన్లు.కేటాయించి పేదవారిని ఆదుకోవాలి 3..ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదవా రికి ఇళ్ల స్థలాలు ఇప్పించ్చాలని కమ్యూనిస్టు పార్టీలో తీర్మానించడం జరిగిందనీ అన్నారు..ఈ కార్యక్రమములో మాజీ కార్యదర్శి ఉత్కూరి రాములు నిమ్మల మనోహర్ తండ మొండయ్య మొదలగువారు అన్నారు...






## ఏక్తా యాత్ర గోడపత్రిక ఆవిష్కరభారీగా తరలిరావాలని పిలుపు: బిజెపి

భీమదేవరపల్లి మే 19 ప్రభాతవార్త:

హిందూ ఏక్తా యాత్ర గోడపత్రిక బిజెపి నాయకులు ఆవిష్కరించారు. సోమవారం రోజున గోడపత్రిక ఆవిష్కరించనంతరం మండల బిజెపి అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఈనెల 22న కరీంనగర్లో కేంద్ర హోంశాఖ సహాయ




మంత్రి బండి సంజయ్ నిర్వహించేహిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏక్తాయాత్రకు వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందువులందరూ ఏకమై కులమతాలకు అతీతంగా ఇందులో అందరూ ఒకటే అది ప్రపంచానికి తెలియజేయాలని యాత్రను విజయవంతం చేయాలని మండల ఏత్త యాత్ర ఇంచార్జ్ వీరమల్ల రవీందర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ అంబీర్ కవిత సీనియర్ నాయకులు గండు సారయ్య దుర్గా సింగ్ సిద్ధమల్ల రమేష్ గుండెల్ సదానందం దొంగల వేణు బొజ్జపూర్ బుద్ధరాజ్ అంకాల సదానందం బైరిసదానందం ఒడేటి బిక్షపతి కాలేరు వికాస్ పాపారావు లక్కిరెడ్డి మల్లారెడ్డి సంతోష్ రామారావు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## కంప్రెస్డ్ బయోె గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చర్యలు

### సి డి ఏం ఏ డా.టి కే శ్రీదేవి ప్లాంటు ఏర్పాటు క్ష్ణ ప్రత్యేక కమిటీ ఏర్పాటు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

బల్దియా పరిధి లో కంప్రెస్డ్ బయోె గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చర్యలు చేపట్టనున్నట్లు సి డి ఏం ఏ డా.టి కే శ్రీదేవి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భం గా సి డి ఏం ఏ మాట్లాడుతూ నగరం లో కంప్రెస్డ్ బయోె గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చర్యలు చేపట్టనున్నట్లు ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకోసం ఈ అంశంలో నాలెడ్జ్ (విజ్ఞానం గల)ఉన్న వ్యక్తిని నియమిస్తామని జీ డబ్ల్యు ఏం సి నగర పరిశుభ్రతను మెరుగుపర్చే దిశగా మరో ముందడుగు వేయనుందని ఇందుకోసం ప్రతి రోజు 20 టన్నుల మునిసిపల్ ఆర్గానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా రీసైకిల్ చేసి, కంప్రెస్డ్ బయోె మీథేన్ గ్యాస్ గా మారుస్తూ వేస్ట్ టుబయోమెథనేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నామని పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో, రూపకల్పన నిర్మాణం వితరణ (ఆర్థిక సహకారం) నిర్వహణ బదలాయింపు ( డి బి ఎఫ్ ఓ టి)మోడల్ ఆధారంగా అమలుచేయడం జరుగుతుందని 25 ఏళ్ల కాలానికి ఒక ప్రైవేట్ సంస్థకు దీని నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. ..లీప్రాజెక్ట్ లో నిర్వహణలో భాగం గా ప్రధానాంశాలురోజుకు 20 టన్నుల ఆర్గానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడంఉత్పత్తి అయ్యే బయోె కంప్రెస్డ్ మెథేన్ గ్యాస్‌ను మార్కెట్‌లో విక్రయించడం ద్వారా ఆదాయాని ఆర్జించడంమిగిలిన వ్యర్థాలను సురక్షి తంగా 20 కిలోమీటర్ల దూరంలో గల ల్యాండ్‌ఫిల్ ప్రాంతాలకు తరలించడంపర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ బఫర్ జోన్ ఏర్పాటు చేయడంప్రైవేట్ భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంఈ ప్లాంట్ వల్ల పరిశుభ్రత, రీసైక్లింగ్ మరియు పరిశుభ్ర ఇంధనం ఉత్పత్తి కలిసివచ్చి ఆర్థికం గా తోడ్పాటు అందిస్తుందని. ఇది స్వచ్ఛ భారత్, గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్ళి మరో కీలకమైన ముందడుగుగా భావించవచ్చును అని సి డి ఏం ఏ తెలిపారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ ఈ ఈ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.



## 21న రైతు ముంగిట్లో.. శాస్త్రవేత్తలు

భీమదేవరపల్లి మే 19 ప్రభాతవార్త:

మండల పరిధిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి హాజరుకావాలని మండల వ్యవసాయ అధికారి పద్మ రైతులను కోరారు. సోమవారం రోజున మండల వ్యవసాయ అధికారి పద్మ పత్రికా ప్రకటన ద్వారా తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21 భీమదేవరపల్లి, 22న గట్ల నర్సింగాపూర్, 23న కొత్తకొండ, 24న ముత్తారం, 28న కొప్పూర్ గ్రామాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరవుతున్నందున అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని వ్యవసాయ అధికారి కోరారు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ కలెక్టరేట్ మే 19 ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి దరఖాస్తు కౌంటర్లను ఆమె సందర్శించి అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి మ డిఆర్డిఓ కౌసల్య దేవి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు, జెడ్పీ సీఈవో రామ్రెడ్డి లతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యల పై అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి వారి సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పరిష్కరించలేని దరఖాస్తులను అందుకు కారణాలను దరఖాస్తుదారునికి తెలియపరచాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారుల సూచించారు. ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా 128 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 54, పిడి హౌసింగ్ మున్సిపాలిటీ7, దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 46దరకాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి సమస్య తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డిసిఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పెంచిన కూలీధరలను వెంటనే అమలు చేయాలి

గార్ల, మే19 ప్రభాతవార్త:

పెంచిన భవననిర్మాణ కూలీ ధరలను వెంటనే అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్షులు జడశ్రీను, కార్యదర్శి షేక్ మౌలానా డిమాండ్ చేశారు. సోమవారం కార్మికులు పెరిగిన ధరలను అమలు చేయాలని అడ్డాలవద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలీధరలను పెంచాలని సుతారి మేస్త్రీలు, కూలీలు గత వారం రోజులుగా చేపట్టిన సమ్మె సిఐటియు నాయకులతో జరిఇపన చర్చలతో ముగిసాయని తెలిపారు. సుతారి మేస్త్రీలు, కూలీలకు గత సంవత్సరం కంటే 50రూపాయలు పెంచినట్లు తెలిపారు. భవన నిర్మాణ యజమానులు, కాంట్రాక్టర్లు భవననిర్మాణ కార్మికులతో సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు, సుతారిమేస్త్రీలు తాళ్ళూరి రవీందర్, కంఠం వెంకన్న, బేతిసత్యం, కత్తి యాదగిరి, లల్లూ, నరసింహారావు, లాలు, మాధవరావు, బి.వెంకన్న, మాధవరావు, రామారావు, శ్రీను, నాగరాజు, బిక్కాన్, అప్జల్, ఖాజా, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, తదితరులున్నారు.



జనగామ వార్త

## కొండగట్టుకు పాదయాత్రగా హనుమాన్ స్వాములు

బచ్చన్నపేట, మే19 ప్రభాతవార్త:
మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ హనుమాన్ దేవాలయం నుంచి హనుమాన్ స్వాములు సోమవారం రోజు ఉదయం కొండగట్టుకి పాదయాత్రగా బయలుదేరడం జరుగుతుందని హనుమాన్ స్వాములు చింతల శ్రీనివాస్, కోనేటి నరేష్, కళ్యాణం ధనంజయ్ కుమారు లు



తెలిపారు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రారంభమైన ఈ పాదయాత్ర 22 వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు చేరుకోవడం జరుగుతుందని, ఈనెల 22 హనుమాన్ జయంతి రోజున హనుమంతుడికి మొక్కులు చెల్లించుకుని, మాలవిరమణ చేసి స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించి రావడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో హనుమాన్ మాలవేసిన స్వాములు చింతల శ్రీనివాస్, కళ్యాణం ధనంజయకుమార్, కోనేటి నరేష్, ఆలేటి భాను, రెడ్డబోయిన నర్సింలు, గొడుగు సాయికుమార్, చేర్యాల రాకేష్ లు ఉన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం పూజారి రాంబ్రహ్మం, వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, ఉత్కం కనకయ్య, రెడ్డబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దత్రపు నరేష్ కుమార్ కు దళిత రత్న అవార్డు

బచ్చన్నపేట, మే19 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన న్యాయవాది, కాంగ్రెస్ నాయకులు దత్రపు నరేష్ కుమార్ కు సోమవారం హైదరాబాదులోని క్లాసిక్ గార్డెన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ ల జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ , కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం, మాదిగ మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు పాలడుగు మేరీ మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందచేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి ఈ అవార్డు అందజేస్తారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత నరేష్ కుమార్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు,




## పాదయాత్ర గా కొండగట్టుకు హనుమాన్ స్వాములు

తరిగొప్పుల, మే 19 ప్రభాత వార్త:
హనుమాన్ మాల ధారణ స్వీకరించిన స్వాములు మాల విరమణకు కొండగట్టుకు పాదయాత్రగా సోమవారం బయలుదేరారు. తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం హనుమాన్ ఆలయం నుండి సుమారు 18



మంది మాల స్వీకరించిన స్వాములు పాదయాత్రగా బయలుదేరి మూడు రోజులలో కొండగట్టు హనుమాన్ ఆలయానికి చేరుకొని ఈనెల 22 న హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ చేయనున్నట్లు గురు స్వామి మూల నాగరాజు గౌడ్ తెలిపారు. అనంతరం మాల స్వీకరించిన మిగతా స్వాములు పాదయాత్రగా బయలుదేరేటువంటి స్వాములను ఊరు చివరి వరకు భక్తిశ్రద్ధలతో భజన చేసుకుంటూ సాగనంపారు. ఈ కార్యక్రమంలో భాషబోయిన రాజు, నవీన్ కుమార్, మూల మహేష్, పరుశరాములు, కనకరత్నం, శ్రీకాంత్, జగదీష్, ప్రశాంత్, కనకయ్య, అజయ్, సాయి తదితర స్వాములు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష

జనగామ టౌన్, మే 19 ప్రభాతవార్త:
ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ల సమావేశం కే. జితేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సప్లమెంటరీ పరీక్షల్లో జనగమ జిల్లా వ్యాప్తంగా 10 పరీక్ష కేంద్రాలను



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్ష కేంద్రాల సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయవలసింది గా కోరారు . విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కాగా, సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించనున్నట్లు, ప్రతిరోజు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈసారి ఈ నెల 25వ తేదీ నాడు ఆదివారం కూడా పరీక్ష ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో డెక్ సభ్యులు ఎస్. శ్రీనివాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రకు తరలిన బిజెపి నాయకులు..

బచ్చన్నపేట, మే19,ప్రభాతవా
ప్రాకిస్తాన్ మీద త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినందుకు ఆర్మీ జవాన్లకు సంఘీభావంగా సోమవారం



జిల్లా కేంద్రం జనగామ పట్టణంలోని తిరంగా యాత్ర నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో దిగ్విజయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్ మండల ఉపాధ్యక్షులు చక్రపాణి ప్రవీణ్ రమేష్, సీనియర్ నాయకులు పెండెం నాగేష్ జూకంటి గణేష్ బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.

## ఎమ్మెల్యే కోటా కింద ఇల్లు చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలి..

జనగామ టౌన్, మే 19 ప్రభాతవార్త:
ఎమ్మెల్యే కోట జిందానే 40!! ముందు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఏఎంసీ



మాజీ చైర్మన్బాలినే సిద్దిలింగం, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి గౌడ్ తెలిపారు. సోమవారం వారి ఆధ్వర్యంలోఇందిరమ్మ మొదటి లబ్ధిదారుల జాబితాలో (ఎల్1)స్థానిక ఎమ్మెల్యేకోట క్రింద 40!! కేటాయించాల్సి ఉండగా, అలా కేటాయించకుండా మొత్తం లబ్ధిదారుల లిస్టులో కాంగ్రెస్ పార్టీ వారికే కేటాయించారన్నారు. వెంటనే ఎమ్మెల్యే కోట క్రింద 40శాతం ఇండ్లు చేర్చే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతూజనగామ కలెక్టరేట్ లోకలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోజనగామ మండలం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు , టిఆర్ఎస్ నాయకులు మొత్తం 15 మంది పాల్గొన్నారు.

## డిహైడ్రేట్ తో వ్యక్తి మృతి

బచ్చన్నపేట, మే19 ప్రభాతవార్త:
డిహైడ్రేట్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామా శివారులో సోమవారం చోటు చేసుకుంది. బోనకొల్లూర్ కు చెందిన బైర మహేష్ (33) అతడు మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా డబ్బులు ఖర్చు చేసేవాడని, ఆదివారం రోజు ఉదయం 8 గంటలకు పనికి వెళుతున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళి సోమవారం రోజున ఉదయం కొడవటూరు గ్రామంలోని చింతకుంట కట్ట వద్ద మృతుడు మహేష్ శవం ఉన్నదని సమాచారం రాగా కుటుంబ సభ్యులు, బంధువులు అందరూ కలిసి వెళ్లి చూసేసరికి డిహైడ్రేట్ తో మహేష్ చనిపోయి ఉన్నాడన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై హమీద్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## కాంగ్రెస్లో రగులుతున్న కారు చిచ్చు..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:
జనగామ జిల్లా కాంగ్రెస్లో రోజురోజుకు అంతర్గత తగాదాలు గ్రూప్ తగాదాలతో కార్చిచ్చు రగులుతుంది. దీంతో అధికార పార్టీ తో పాటు జిల్లా డిసిసి అధ్యక్షునికి ఈ సమస్య తలనొప్పిగా మారింది. సొంత కార్యకర్తలు వారి ఒంటెద్దు పోకడ వల్ల కాంగ్రెస్లో చీలిక వ్యవహారం పార్టీని కలవరపెడుతుంది. బసన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి తీరుపై పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కొన్ని రోజులుగా గురువుగా ఉన్నారు. పార్టీ కార్యక్రమాలు అన్నిట్లో ఆయన అనుచరులు తప్ప వేరే వారికి ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. దీంతో కార్యకర్తలు అసంతృప్తితో రగులుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దక్కలేదని వాదన వినిపిస్తున్న పార్టీ రూల్స్ అతిక్రమించకుండా ఉండాలని ఇన్ని రోజులుగా మౌనంగా ఉన్నట్టు తెలిసింది. కాగా, రోజురోజుకు బాల్రెడ్డి పేరు మండల కాంగ్రెస్ కు నష్టం వాడే ప్రమాదం ఉందని ఆయనను తప్పించి పగ్గాలు ఇవ్వాలని కొరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే టీసీసీ అధ్యక్షుడు కుమ్ముడు ప్రతాపరెడ్డికి అలాగే ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి పలుమార్లు ఫిర్యాదు చేశారు ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలను వారు ఉద్యోగించి నట్లు తెలిసింది. జిల్లా పార్టీ అధ్యక్షునికి తెలియకుండానే ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ నాయకుల నాగపురి కిరణ్ తో కలిసి చెక్కుల పంపిణీ చేయడానికి చూసిన తరుణంలో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో అతిగా ప్రవర్తిస్తూ తన ఇష్టానుసారంగా చలామణి చేయడం పట్ల కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**-నర్సంపేట**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, మే 19, ప్రభాతవార్త*

రైతులు నష్టపోకుండా ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.సోమవారం నర్సంపేట రైతు వేదికలో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సత్యశారదతో కలిసి అధికారులు,రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబి కాలంలో నియోజకవర్గంలోని 6 మండలాల్లో అధిక వరి దిగుబడి వచ్చిందని,ఇప్పటివరకు 40శాతం ధాన్యం కొనుగోలు చేశారని అన్నారు.క్షేత్రస్థాయిలో మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి అధికారులు ధాన్యం నిలువ వివరాలు సేకరించి,దాని ప్రకారం ప్రణాళికాబద్ధంగా లారీలను,హమాలీలను ఏర్పాటు చేసుకొని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అన్నారు.రైస్ మిల్లర్లకు సామర్థ్యాన్ని బట్టి



వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులను ఆదేశించారు.కొంతమంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.ట్రక్ షీట్ ప్రకారమే తీసుకోవాలని కోతలు విధిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.1638 రకం ధాన్యంను గ్రేడ్ ఏ క్రింద పరిగణించి వాటిని తిరస్కరించకుండ తీసుకోవాలని అన్నారు.ఎక్కువ నూకలు వస్తున్నాయని బోయిల్డ్ రైస్ క్రింద తీసుకోనుటకు అనుమతించాలని మిల్లర్లు ఎమ్మెల్యేకు తెలుపగా, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన వదాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో 1.07 మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 31.54 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. ఇంకను 70వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, డీఆర్డీవో కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఆర్డీవో ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఎం జిల్లా కమిటీ**

**సభ్యులు ఈసంపెల్లి బాబు**

*నర్సంపేట, మే 19, ప్రభాతవార్త*

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు,స్వాతంత్ర సమరయోధుడు,కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు,కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు.సహచరులు



పుచ్చపల్లి సుందరయ్యను కామ్రేడ్ పిఎస్ అని పిలిచే వారని అన్నారు.సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపడన్నారు.స్వాతంత్ర సమరంలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడన్నాడు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, బేంబెలి మలహల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, రుద్రరపు లక్ష్మి, నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక ఇంద్రయాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత సహకార శక్తి పెంపు కోసం స్వకృషి ఉద్యమం

*నర్సంపేట, మే 19, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పని చేస్తుందని దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల చంద్ర పురుషుల పొదుపు సంఘం 19వ వార్షిక మహసభ సంఘ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు, ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ప్రవేశపెట్టారు.పొదుపు సంఘంలో నిర్వహిస్తున్న వివిధ ఖాతాల పట్ల మహసభలో చర్చించి సంఘంం అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలతో చర్చించుకున్నారు. 2025 మార్చి నెల వరకు 410 మంది సభ్యులతో రూ.60లక్షల 76వేల 567 నిధులు



ఉన్నట్లు గణకుడు ఏదెల్లి మహేందర్ రెడ్డి తెలియజేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ సంఘం సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం స్వకృషి ఉద్యమం పొదుపు సంఘాలు ఎంతగానో దోహద పడుతున్నాయని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల కుమారస్వామి పేర్కొన్నారు.ఉత్తమ సంఘ సభ్యునిగా ఎన్నికైన వరంగంటి ప్రవీణ రెడ్డి, ఉత్తమ పాలకవర్గం సభ్యులు బాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోతు రమేష్, కందుల శ్రీనివాస్ గౌడ్‌లకు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

**నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక...:**

2025-26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎంపిక కోసం ఎన్నికల నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా కందుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా వద్దేపల్లి మృత్యుంజయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ప్రకటించారు.చంద్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా వరుసగా పదవసారి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోతు రమేష్, బాషబోయిన రాజు,పాక రాజయ్య, నలపాల ప్రభాకర్, బాషబోయిన చరణ్ రాజ్, మామిడి ఐలయ్య, ఉప్పుల రాజు, బానోతు సాంబయ్య, అజ్మీర జితేందర్, సయ్యద్ బషీర్‌తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, మే 19, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు.సోమవారం నర్సంపేట పట్టణం 1వ డివిజన్‌కి చెందిన లక్కర్స్ రమేష్ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా వారి ఆరోగ్య స్థితిగతులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

*దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని సిబ్బంది అవగాహన పరుచాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్డీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎంలు ప్రభావతి, కోమల, రజిత, సరిత, ఆశా కార్యకర్తలు సరళ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు రైలు కింద పడి యువకుడు మృతి

*నెక్కొండ, మే 19, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని నెక్కొండ రైల్వే స్టేషన్‌లో సోమవారం నెలకొంది. వివరాల్లోకి వెళితే రెడ్లవాడ గ్రామానికి చెందిన కర్నేకంటి మహేష్(19) అనే యువకుడు హైదరాబాద్‌లో హౌస్‌కీపింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం మహేష్ తాతయ్య యాదగిరి మృతిచెందగా స్వగ్రామానికి వచ్చి తాత అంత్యక్రియల్లో పాల్గొని తిరుగు ప్రయాణంలో సోమవారం ఉదయం కేఎం.నెం.406/7-5 ఆఫ్‌లైన్ నెక్కొండ రేల్వే స్టేషన్ యార్డు నందు రైలు పట్టాలు దాటుతుండగా ఆఫ్‌లైన్‌పై వెళ్లు గుర్తు తెలియని రైలు బండి ప్రమాదవశాత్తు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు, శవపంచనామ అనంతరం మృతుడి తండ్రి ఐలయ్యకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

*భూపాలపల్లి, మే 19, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి రెస్క్యూ స్టేషన్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహ ప్రతిష్ఠకు ప్రత్యేక పూజల చేశారు. మరియు గజస్తంభ ప్రతిష్టాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాల్ పల్లిలో రెస్క్యూ స్టేషన్లో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోష దాయకమని కేవలం ఆరు నెలల్లో గుడి నిర్మించి, ప్రారంభించడం చాలా సంతోషదాయక విశయమని ఈ ఆలయాన్ని భూపాలపల్లి పట్టణ ప్రజలు కూడా దర్శించుకోవడానికి వీలుగా నిర్మించడం అభినందనీయమని ఆయన



పేర్కొన్నారు. ఏరియా జి ఏం మాట్లాడుతూ చాలా శ్రమకు వ్యయానికి వొర్చి ఈ గుడిని నిర్మిచడం అభినందనీయమని దాతలు విరాళాలు ఇవ్వడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఆలయం ఇంకా అభివృద్ధి పథంలో నడవాలని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అలాగే సింగరేణి డైరెక్టర్ పిపి !!పా వెంకటేశ్వర్లు, భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణ రెడ్డి అమ్మవారిని దర్శించు కున్నారు. ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , పర్సనల్ మేనేజర్ మారుతి, రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ రాజేందర్ రెడ్డి, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## భూపాలపల్లి ఏరియాలో పర్యటించిన డైరెక్టర్

*భూపాలపల్లి, మే 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి ఏరియాలో డైరెక్టర్ పిపి అండ్ పా వెంకటేశ్వర్లు మైన్స్ రెస్క్యూ స్టేషన్, కేటీకే ఉపరితల గనులను మరియు ఉప్పల్ రైల్వే స్లయిడ్ పాయింట్ సంధర్శించడం జరిగింధని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. ఇట్టి పర్యటనలో భాగంగా డైరెక్టర్ గారు మైన్స్ రెస్క్యూలో అన్ని పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఇలాంటి విపత్తులు సంభవించిన త్వరగా విపత్తు ప్రదేశానికి చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.. అనంతరం స్థానిక కె టి కె ఓసీ 2, ఓసీ 3 ఉపరితల గనులను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డితో కలిసి మొదటగా వ్యూ పాయింట్ వద్దకు వెళ్ళి ఓ సి పి గని యొక్క ప్లాన్ లను పరిశీలించి ఉపరితల గనులలో జరుగుతున్న పని విధానాలను, స్థితి గతులను మరియు యంత్రాల యొక్క పని తీర్లను తెలుసుకోవడం జరిగింధి. భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేధించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేసుకొని రక్షణతో కూడుకున్న ఉత్పత్తిని సాధించాలని చెప్పడం జరిగింధి. ఉద్యోగులందరు సమిష్టిగా కృషి చేసి ఉత్పత్తి శాతాన్ని పెంచి కంపనీ మనుగడకు తోడ్పడాలని సూచించడం జరిగింధి. రాబోయే వర్షాకాల వాతావరణానికి బొగ్గు ఉత్పత్తి, రవాణా నిలువకుండా సజావుగా సాగే విధంగా ముందస్తు ప్రణాళికలు ఇప్పటి నుండే సిద్ధం చేసుకొని ఉండాలని అధికారులకు సూచించారు. తరువాత ఉప్పల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు . సింగరేణి డైరెక్టర్ వెంట ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, సెక్యూరిటీ అఫీసర్ మురళీ మోహన్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో వైద్య విషయాలపై అవగాహన కలిగి ఉండాలి

*రేగొండ మే 19 ప్రభాతవార్త :*




గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వైద్య విషయంలో ప్రతి ఒక్కరు వైద్య అవసరాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రజ్వల్ హెచ్ !! ఎం ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులందరూ శారీరకంగా మానసికంగా శ్రమతో అనేక ఒత్తిడి లకు గురైన సందర్భాలు ఎన్నో జరుగుతున్నాయని అన్నారు. సోమవారం మండలంలోని నిజంపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్ర సిబ్బంది పోతు సునీల్ ఆధ్వర్యంలో ప్రజ్వల్ రైతు కంపెనీ మరియు మెడికవర్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రజ్వల్ సి ఈ ఓ పెద్దపల్లి రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. రైతులు ఆరోగ్యంగా ఉండాలని అనునిత్యం ఇలాంటి వైద్యుల సహకారంతో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనేక మందికి వైద్య సదుపాయాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు మేనేజర్ వై.ఇన్నారెడ్డి మాట్లాడుతు ప్రజ్వల్ బి సి ఐ హెచ్!! ఎం ప్రాజెక్టులో భాగంగా నియమాలకు అనుగుణంగా జీవనోపాదులు మెరుగుపరచడం కొరకై అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ముఖ్యంగా రైతులు అనునిత్యం శ్రామికుడు శారీరకంగా మానసికంగా లోనై అనారోగ్యానికి గురవుతున్న సందర్భాలలో మెడికవర్ లయన్స్ క్లబ్ వారితో సంయుక్తంగా ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. వైద్య నిపుణుల సూచనల మేరకు వైద్య సౌకర్యాలను సద్వినియోగం పరుచుకొని ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనలు పాటించాలని అన్నారు. శరత్ ఐ విజన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు ప్రాజెక్టు స్థాయిలో 224 మందికి ఉచితంగా కంటి పరీక్షలు తోపాటు కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. దీని ద్వారా వారి కుటుంబాలలో ఎంతో కొంత ఆర్థికంగా మెరుగైందని వివరించారు. మెడికవర్ హాస్పిటల్ వైద్యులు నెత్రాలజిస్ట్ వైద్యులు జోగు శ్రావణ్ కుమార్ , డాక్టర్ వెంకటరమణ, ఎం ఐ ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ ,పి యు మేనేజర్ గుడిమల మానస చౌదరి, క్షేత్ర సిబ్బంది ఎస్.కె గౌస్, తారాల తిరుపతి, బైకని ప్రశాంత్, వంశీ, రవి, చందర్, బిసిఐ రైతులు లింగమూర్తి, పోతురాజు, ఐలయ్య, లింగన్న, రాజయ్య, పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి రూ లక్ష విరాళం

*చిట్యాల, మే 19 ప్రభాతవార్త:*

మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన రాచమల్లు అర్జున్ రెడ్డి, కృష్ణారెడ్డి లు రూ లక్ష 1116 విరాళాన్ని అందించి తమ దైవభక్తిని చాటుకున్నారు. ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాలను అందించడం పట్ల ఆలయ కమిటీ చైర్మన్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మోతుకూరి నరేష్, బిల్లా సత్యనారాయణ రెడ్డి, కాలువ సమ్మిరెడ్డి, బొమ్మ శంకర్, కొక్కుల సారంగం, రాజు, చెక్క నరసయ్య, సర్వ శరత్, తీగల నాగరాజు, అనగాని రాజయ్య, తిప్పనవేనీ రవి, చింత నిప్పుల మధు, ఆలయ ప్రధాన అర్చకులు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

*భూపాలపల్లి, మే 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని వేషాలపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రజలకు మంచి నీటి కోసం సంపు ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అంతకు ముందు అక్కడ నివసించే ప్రజలు మంచి నీరు సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఎమ్మెల్యే జీఎస్సార్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సంపులో మోటార్లను ఏర్పాటు చేయగా, సోమవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. దీనితో అక్కడ నివసించే ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మంచి నీరు సౌకర్యం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కు కాలనీ వాసులు కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్యే కాలనీ వాసులతో కొద్ది సేపు మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగగా రహదారి, విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాలనీ వాసులకు రహదారి, విద్యుత్ లైన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అరటి తోట దగ్ధం

### రూ 5 లక్షల ఆస్తి నష్టం

*చిట్యాల, మే 19 ప్రభాతవార్త;*

మండలంలోని రామ చంద్రపురం గ్రామానికి చెందిన ఖ్యాతం వెంకటరమణ అరటి తోట ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి ఎకరం న్నరా మేర అరటితోట దగ్ధమైందని బాధితుడు చెప్పారు. గ్రామానికి చెందిన వెంకటరమణ ఐదు ఎకరాల విస్తీర్ణంలో అరటి తోట సాగు చేసినట్లు చెప్పారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించు ఎకరం న్నర అరటి తోట దగ్ధమైందని చెప్పాడు. ఈ సంఘటనకు తనకు రూ 5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు విలపిస్తూ చెప్పాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తనకు ఆర్థిక సహాయం చేసే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## నేడు ఆంజనేయస్వామి దేవాలయంలో మహా అన్నదానం

*గణపురం మే 19 ప్రభాతవార్త*

నేడు మంగళవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షి ణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ మాల ధారణ భక్తులకు భిక్ష మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు ఆలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు తెలిపారు. గ్రామంలోని హనుమాన్ భక్తులు గ్రామస్థులు పాల్గొని అన్నప్రసాదాలు.. స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్నిబోనాల ఉమా రాజమోళి దంపతులు ఏర్పాటు చేయనున్నట్లు అర్చకులు వేణుగోపాలచార్యులు

## విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

*భూపాలపల్లి, మే 19, ప్రభాతవార్త*

దుర్గామాత ఆశీస్సులతో భూపాలపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధి, సంక్షేమంలో ముందుకెళ్తూ ప్రజలందరూ సంతోషంగా జీవించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి కోరారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు సింగరేణి కార్మికులు మరియు సింగరేణి యాజమాన్యం సహాయ సహకారాలతో నిర్మించుకున్న దుర్గాదేవి ఆలయంలో ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న స్వామి మాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్ని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. వారి వెంట భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్, మాజీ ఎంపీపీ విద్యాసాగర్ రెడ్డి, టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, గండ్ర యువసేన నాయకులు కరాటే శ్రీను, శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

# అల్లుడిని చంపిన కేసులో నిందితుల అరెస్ట్

**-డిఎస్పి తిరుమలరావు**

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*

అల్లుడిని చంపిన కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ డిఎస్పి తిరుమలరావు తెలిపారు. సోమవారం మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ కేసముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం బల్లార్ష ప్రాంతానికి చెందిన లకావత్ బాల అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత 5సంవత్సరాల నుండి భార్యభర్తలు ఇద్దరు హైదరాబాద్‌లో పనిచేస్తూ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో మృతుని భార్య మరోక వ్యక్తితో



అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో గొడవలు జరిగే క్రమంలో మృతుని భార్య మౌనిక ధర్మారం తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో ఈ నెల 17న మృతుడు లకావత్ బాల, తన అన్న లకావత్ బావ్‌సింగ్‌లు ఇద్దరు ధర్మారం తండాకు వెళ్లి బాల తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ పడుతుండగా ఇంతలో తన భార్య, అత్తమామలు అందరు గొడవపడి అతన్ని చంపాలనే ఉద్దేశ్యంతో మృతుని కళ్లలో కారం చల్లగా మామ బానోత్ వీరన్న కత్తితో కత్తితో అల్లుని చాతిపై పొడవగా తీవ్ర రక్తస్రావం కాగా అతన్ని అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 10గంటల సమయంలో మరణించాడని తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబర్చిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్, ఎస్సై రవికిరణ్, సిబ్బంది ఐలయ్య, రాజు, వెంకన్న, రాజేందర్‌లను జిల్లా ఎస్పి అభినందించారు.

## జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే19,(ప్రభాతవార్త):*

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డోర్నకల్ బ్రాంచ్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫిసర్, డెవలప్‌మెంట్ ఆఫిసర్, సేల్స్ ఆఫిసర్ పోస్టులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 21న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీ, ఇంటర్, పదోవ తరగతి ఉత్తీర్ణతతో పాటు 20నుండి 40మధ్య వయసు గల నిరుద్యోగ అభ్యర్థులు అర్హులని జాబ్‌మేళకు హాజరయ్యే వారు తమ బయెడేటాతో పాటు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు,బ్యాంక్ అకౌంట్, పాస్‌ఫోటోలులో హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన వారు డోర్నకల్, గార్ల, కురవి, బయ్యారం, సీరోలు, డోర్నకల్ మున్సిపాలిటి, మరిపెడ తమ సొంత మండలాల్లో పనిచేసుకునే సదుపాయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఏరియా మేనేజర్ నాగరాజు-9493903029, ప్రశాంత్-6303935137, ఇందిరా-9701418032, ఫణికుమారి-9381447368 లను సంప్రదించాలన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

*మహబూబాబాద్ టౌన్,మే19,(ప్రభాతవార్త):*

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక భూపోరాట కేంద్రంలోని కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య నాయకుల్లో సుందరయ్య ఒకరని కొనియాడారు. నేడు ప్రపంచీకరణ పేరుతో జరిగే ఆర్థిక వలసవాదం దేశాన్ని కబళిస్తున్న వేళ సుందరయ్య లాంటి నేతలు అవసరం అన్నారు. ఎదురుతిరగే మతోన్మాదంతో మగ్గిపోతున్న సామాజిక చైతన్యానికి సుందరయ్య దారి చూపారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషిచేసిన మహనీయుడు సుందరయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, ఉమారాణి, రవి, బేబీ, ప్రవీణ్, ప్రియాంక, గోపిచంద్, నీలా, కృష్ణ, శృతి, కీర్తన, అనూష తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌రెడ్డి**

*మరిపెడ,మే19,(ప్రభాతవార్త):*



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాక రొరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నీలికుర్తి గ్రామంలో జరిగిన సిపిఐ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరిగే అవకతవకలపై అధికారులను నిలదీసి ప్రతి పేదవానికి లబ్ధి చేకూరే విధంగా కమ్యూనిస్టు కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి కల్పించడంలో, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ గ్రామ కార్యదర్శిగా అనపర్తి సత్యంతో పాటు ఐదుగురిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఇటీవల ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్‌గా ఎన్నికైన నల్లు సుధాకర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, పాలేపాక వెంకన్న, గాడిపల్లి వెంకన్న, మల్లేష్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం తహశీల్దారుగా నాగరాజు

*బయ్యారం,మే19,(ప్రభాతవార్త):*



బయ్యారం మండల తహశీల్దారుగా సి.హెచ్ నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బయ్యారం తహశీల్దారుగా పనిచేసిన బి.విజయ బదిలీపై కురవి మండలానికి వెళ్లారు. నర్సింహులపేట మండల తహశీల్దారుగా పనిచేసిన సి.హెచ్ నాగరాజు బదిలీపై బయ్యారం మండలానికి వచ్చారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డియంహెచ్‌వో

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులను సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవిరాథోడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 నిబంధనలను అనుసరించి మాత్రమే రుసుం తీసుకోవాలన్నారు. ఫైర్‌సేఫ్టికి సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని, బయెమెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చే సర్టిఫికెట్లను విధిగా తీసుకొని ఆసుపత్రిలో అందరికి కనిపించేలా ప్రదర్శించాలన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌ను ఉల్లంగిస్తే అట్టి ఆసుపత్రి అనుమతి పత్రాలను రద్దుచేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో అనుమంతి పొందిన రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే స్కానింగ్ చేయాలన్నారు. స్కానింగ్ అనంతరం లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్య నేరం అన్నారు. ఫామ్-ఎఫ్ లు ఏ రోజుకు ఆ రోజు ఆన్‌లైన్ చేసి ప్రతి నెల 5వ తేదీ లోపు జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ఈవో లోక్య, అరుణ్, మనోహర్, సిసి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో దాగిఉన్న నిజాలను బహిర్గతం చేయాలి

**-పహల్గామ్ హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలి**

**-సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

*బయ్యారం,మే19,(ప్రభాతవార్త):*

జమ్ముకాశ్మీర్ రాష్ట్రం పహల్గామ్‌లో ఇటీవల దేశ పర్యాటకులను మతం ఆధారంగా దారుణంగా చంపడం కాశ్మీరిలతో సహ దేశమంతా ఖండించిందని, కాశ్మీరి లోయలో ఉగ్రవాదిని ఖండిస్తూనే భద్రతా లోపాలతో సహ సంఘటనకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. పహల్గామ్ హత్యలపై సమగ్రమైన ఉన్నతస్థాయి దర్యాప్తును చేపట్టి నిందితులను చట్టంముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పార్టీ కేంద్రకమిటీ పిలుపులో భాగంగా పార్టీ మండల



కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ అధ్యక్షతన సోమవారం మండలంలోని కొత్తపేటలో జరిగిన మండలస్థాయి సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడింది పాకిస్తాన్ అని మోదీ నేతృత్వంలోని ఆర్.ఎస్.ఎస్-బిజెపి ప్రభుత్వం మే 7న అర్ధరాత్రి పాకిస్తాన్ పాలిత కాశ్మీర్, పంజాబ్(పాకిస్తాన్)లోని అనేక కేంద్రాలపై క్షిపణి దాడులను ప్రారంభించిందన్నారు. రెండు దేశాల సరిహద్దు రాష్ట్రాల్లో వినాశకర బెదిరింపులకు ఉభయ దేశాలు పాల్పడ్డాయన్నారు. మే 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత కాల్పుల విరమణ చేశాడని, ఈ ప్రకటన మోడీ ప్రభుత్వ లొంగుబాటును బహిర్గత పరిచిందని అన్నారు. ఈ దాడులు ప్రారంభం, కాల్పుల విరమణ ఒప్పందం, వీటిలో సామ్రాజ్యవాద శక్తుల పాత్రతో సహా అన్నింటిని బహిర్గత పరుచాలన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించిన అన్ని వాస్తవాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు యాకన్నలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నాగేశ్వరరావు, ఊకె పద్మ, చింత వెంకన్న, తోకల వెంకన్న, తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్, రామగిరి బిక్షం, నర్సింహ, నాగేశ్వరరావు, మురళి, వీరభద్రం, సోమక్క, నర్సక్క, భారతమ్మ, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ తహశీల్దారుగా కృష్ణవేణి

*మరిపెడ,మే19,(ప్రభాతవార్త):*



మరిపెడ మండల తహశీల్దారుగా కె.కృష్ణవేణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా విధులు నిర్వహించిన దొడ్డారపు సైదులు ఖమ్మం జిల్లా అర్బన్ మండలానికి బదిలీపై వెళ్లారు. డోర్నకల్ తహశీల్దారుగా ఉన్న కృష్ణవేణి మరిపెడ తహశీల్దారుగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటానని, రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఎలాంటి సందేహాలు ఉన్నా నేరుగా కార్యాలయంలో తనను సంప్రదించాలని తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : కలెక్టర్

చిన్నగూడూరు,మే 19,(ప్రభాతవార్త)

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం చిన్నగూడూరు, విస్సంపల్లి, ఉగ్గంపల్లి ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో లారీలు, గొనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించి రైతులకు ఎలాంటి



సమస్యలు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడువకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు మహబూబ్‌అలీ, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

తొర్రూరు వార్త

## ధాన్యం రవాణాకు వాహనాలను సమకూర్చాలి : సిపిఎం

నెల్లికుదురు, మే 19, (ప్రభాతవార్త)



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలైన వరిధాన్యంను తరలించడానికి అవసరమైన వాహనాలను సమకూర్చి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి ఇ సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆలేరు,మునిగలవీడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఎక్కువగా వచ్చినందున రైతులకు టూరాలపోసి మిషన్లు అదనంగా మరో 2 ఏర్పాటు చేయాలని,వర్షాలు కురుస్తున్నందున తడిసిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రైతులు పండించిన సన్నరకమైన,దొడ్డురకమైన దాన్యంను మిల్లులు త్వరగా దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబుగౌడ్, వెంకన్న, ఎల్లయ్య, రాములు, ఐలయ్య, సాయిలు,మల్లికాంబ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు మే 19 (ప్రభాతవార్త)




కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో సంచిత స్థానం కల్పిస్తామని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని నాంచారి మడూరు శివారు రెడ్డి గార్డెన్ లో సోమవారం కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,జిల్లా పరిశీలకులారు కూచన రవళి రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ....నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తున్నామని, ప్రతి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది పరుస్తున్నామని తెలిపారు.తొర్రూరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తెస్తానని, గతంలో మంత్రిగా ఉన్న సమయంలో దయాకర్ రావు కనీసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తేలేకపోయారని విమర్శించారు. పట్టణంలో మినీ ట్యాంకుబండ్, ఆడిటోరియం పనులు కొనసాగుతున్నాయని,వంద పడకల ఆసుపత్రి పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అభివృద్ది విషయంలో రాజీ పడబోనని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు సన్న అన్నంతో కడుపు నింపుతున్నామని, పేదల కష్టం తెలిసిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకంతో యువతను బలోపేతం చేస్తున్నమన్నారు.ఆడవాళ్ళమని చులకనగా మాట్లాడుతున్నారని, తాము ఆడ పులులమని... తమ సహనాన్ని పరీక్షి స్తే అగ్ని గుండాల్లా మారతామని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్

నర్సింహులపేట,మే19... (ప్రభాత వార్త)



నర్సింహులపేట మండల నూతన తహశీల్దార్ గా రమేష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన నాగరాజు బదిలీపై బయ్యారం వెళ్లారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేసిన రమేష్ బాబు నర్సింహులపేటకు వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలకు అందుబాటులోకి ఉండి సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్,జూనియర్ అసిస్టెంట్ రమేష్,కిరణ్,సుమలత,వీఆర్ఏలు తదితరులు ఉన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులు,విత్తనాలు సరఫరా చేయాలి

### అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకుల వినతి

ఇనుగుర్తి (ప్రభాతవార్త) మే 19



రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని, ఈ సంవత్సరం వ్యవసాయ రభీ సీజన్ ప్రారంభమైనందున అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తాసిల్దార్ కే రవీందర్ కు పలు సమస్యలపై వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కన్నంత రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులకు సకాలంలో అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు సరఫరా చేసి నకిలీ విత్తనాలు,పురుగు మందులు విక్రయించే వారిని అరెస్ట్ చేసి, వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి లైసెన్స్ ను రద్దు చేయాలని కోరారు. ఎస్.కె యాకుబ్ పాష,బొల్లం చంద్రయ్య,తిలక్, హనుమ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే19,(ప్రభాతవార్త):



రానున్న వర్షాకాల సీజన్ నేపథ్యంలో నకిలీ విత్తనాలను అరికట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. సోమవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ వానాకాల సీజన్‌కి విత్తనాలు, ఎరువులు సరిపడా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామాలలో నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు తావు ఇవ్వొద్దని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలోని చిన్న సన్నకారు రైతులుకు అందేవిధంగా చూడాలన్నారు. ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, మరిపెడ ఏడిఏ విజయచంద్ర, జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ టెక్నికల్ ఏడిఏ బి.మురళి జావేద్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి కామ్రేడ్ సుందరయ్య

మరిపెడ,మే19,(ప్రభాతవార్త):

స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప పార్లమెంట్ నేత, త్యాగశీలి, ఆదర్శమూర్తి, పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని సిపిఐ(ఎం) మండల నాయకులు కొండ ఉప్పలయ్య అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జమిందారి కుటుంబంలో పుట్టిన సుందరయ్య అట్టడుగు వర్గాల పేద ప్రజల కోసం అనునిత్యం పనిచేశారన్నారు. వందలాది ఎకరాల తన భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారన్నారు. ఉత్తమ పార్లమెంట్ నేతగా సేవలందించి పేద ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో వినిపించారన్నారు. సిఐటియు జిల్లా పెద్దపల్లి జిల్లా నాయకులు చిప్పరపల్లి ఉపేందర్, జిన్నా లచ్చయ్య, జిన్న మాధవి, సైదులు, వెంకన్న, శ్రీను, రామన్న, నాగేష్, దుర్గయ్య, ఎల్లయ్య, అనిల్, మల్లయ్య, జ్యోతి, మల్లికాంబ, గంగ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా చందా నరేష్

నెల్లికుదురు,మే 19, (ప్రభాతవార్త)



మండలానికి నూతన తహశీల్దార్‌గా చందా నరేష్ సోమవారం చందా నరేష్ పదవి బాధ్యతలు స్వీకరించారు.2006లో తాడ్వాయి మండలంలో జూనియర్ అసిస్టెంట్‌గా,2009లో మంగపేట మండలంలో ఆర్ఐగా,2016లో డిటిగా రేగొండ మండలంలో,మహబాద్ కలెక్టరేట్‌లో తహశీల్దార్‌గా 2021 నుండి,21/2 సవంత్సరాలు కొత్తగూడ తమశీల్దార్‌గా,2023లో కేవలం 2నెలలు కేసముద్రం తహశీల్దార్‌గా, అనంతరం ఎన్నికలకు ముందు సిరోల్ తహశీల్దార్‌గా విదులు నిర్వహిస్తున్న క్రమంలో భద్రాద్రి జిల్లా దమ్మన్నపేట మండల తహశీల్దార్‌గా విదులు నిర్వహించిన అనంతరం ప్రస్తుతం నెల్లికుదురు తహశీల్దార్‌గా నియామకం అయ్యారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... తాము ఎల్లవేళల ప్రజలు అందుబాటులో ఉండి సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని,మండల ప్రజలు సహకరించాలని సూచించారు.

## నకిలీ విత్తనాలు అరికట్టాలని తాసిల్దార్ కు వినతి

నరసింహుల పేట... (ప్రభాత వార్త19...




నకిలీ విత్తనాలు పురుగు మందులను నియంత్రించాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ రమేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం వానాకాలం సీజన్ పంట ప్రారంభం కానున్న గ్రామాలలో రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఇలాంటి పర్మిషన్ లేని నకిలీ విత్తనాలను గ్రామాల్లో ఏజెంట్ ఏర్పాటు చేసుకొని విక్రయిస్తున్నారని ఇలాంటి నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పెండింగ్లో ఉన్న రైతుబంధు కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ అందజేశారు. జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు జాటోత్ బిక్షపతి యాకూబ్ శీను ముత్తయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి యేటా కెజిబివిల్లో సమ్మర్ క్యాంపులు

**గూడూరు, మే 19, (ప్రభాతవార్త)**

వేసవి సెలవుల్లో విద్యార్థులకు వివిధ అంశాల్లో తర్ఫీదునిచ్చి వారిని ఉత్సాహ పరచే క్రమంలో ఇకనుండి జిల్లాలోని కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయాల్లో ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపుల కొనసాగింపు ఉంటుందని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో 15 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపు ముగింపు సందర్భంగా సోమవారం



గురుకులంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని వివిధ కెజిబివిలకు చెందిన బాలికలు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనగా వారికి విద్యతో పాటు మ్యూజిక్, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్‌మ్యాథ్స్, ఆటపాటల వంటి అంశాల్లో నైపుణ్యాన్ని పెంచే రీతిలో రిసోర్స్‌పర్సన్లు కృషి చేయడంతో సమ్మర్ క్యాంపు విజయవంతమైందన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి క్యాంపులు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ సందర్భంగా క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనబరచిన బాలికలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, జిసిఓ విజయకుమారి, ఎంఓ ఆజాద్, ఎమ్మీఓ రవికుమార్, ఎస్‌ఓ సునిత, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్టు

**కేసముద్రం, మే 19, (ప్రభాతవార్త)**

మండలంలోని ధర్మారంతండాలో లకావత్ బాలా (30)పై కారంపొడి, కత్తితో దాడి చేసి చంపిన కేసులో నిందితులు ముగ్గురిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తిరుపతిరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన విలేకరులకు వెల్లడించారు.



మహారాష్ట్రలోని బల్లార్షాకు చెందిన లకావత్ బాలాకు ధర్మారం తండాకు చెందిన బానోతు వీరన్న కూతురు మౌనికతో 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు కూడా ఉండగా ఐదేళ్లుగా వీరు హైదరాబాద్‌లో పనిచేసుకుంటూ జీవనం గడుపుతుండగా బాలా భార్య వివాహేతరసంబంధం నెరుపుతున్నదన్న విషయంలో గొడవలు జరిగేవని, ఆ క్రమంలో మౌనిక తమ ధర్మారంతండాకు చేరుకొని తన తల్లిదండ్రుల వద్ద ఉంటుండగా ఈనెల 17న బాలాతో పాటు అతని సోదరుడు బావుసింగ్‌లు కలిసి ధర్మాతండాలోని వీరన్న ఇంటికి చేరుకొని మౌనిక వివాహేతరసంబంధం గురించి గొడవ పడుతున్న క్రమంలో భార్య మౌనిక, అత్తమామలు వీరన్న, కైలాలు కలిసి బాలా కళ్లల్లో కారంపొడి చల్లారని, ఆసమయంలో వీరన్న కత్తితో బాలాను పొడవడంతో తీవ్రంగా గాయపడిన అతనిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి పది గంటలకు మృతి చెందాడని డిఎస్పీ తెలిపారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులుగా ఉన్న బాల భార్య మౌనిక, మామ వీరన్న, అత్త కైలలను సోమవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్‌రాజు పాల్గొన్నారు.

# బొడ్రాయి వేడుకల్లో ఎమ్మెల్యే

**గూడూరు, మే 19, (ప్రభాతవార్త)**

మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొన్నారు. ఈమేరకు గ్రామదేవతల వద్ద, ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠాపన వేడుకలను ఘనంగా జరుపుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# శిక్షణాశిబిర ఏర్పాట్లను పరిశీలించిన డిఇఓ

**గూడూరు, మే 19, (ప్రభాతవార్త)**

ఈనెల 20 నుండి స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణాశిబిర ఏర్పాట్లను డిఇఓ రవీందర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేసారు. ఈ శిక్షణాశిబిరానికి వంద శాతం ఉపాధ్యాయులందరూ పూర్తిశాతం హాజరు కావాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా హాజరు విధానం ఉంటుందని అన్నారు. శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాల ఆధారంగా తరగతి గదుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాల్సిన అవసరం ఉన్నందున శిబిరానికి ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలన్నారు. ఆయన వెంట ఎమ్మీఓ రవికుమార్, హెచ్ఎం సదాశివ, డిఆర్‌పిలు, సిఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

# బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్

**గూడూరు, మే 19, (ప్రభాతవార్త)**



గూడూరు మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన తహసిల్దార్ ఎస్ నాగభవాని సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈనెల 18న జిల్లా కలెక్టర్ చేపట్టిన తహసిల్దార్ల బదిలీ ప్రక్రియలో ఇక్కడ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రరాజేశ్వర్‌రావును మహబూబాబాద్ మండలానికి బదిలీ చేసారు. ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన నాగభవాని సోమవారం స్థానిక తహసిల్ కార్యాలయంలో విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా గత నెల 22నచే గూడూరు తహసిల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న చంద్రరాజేశ్వర్‌రావు కేవలం 26 రోజుల్లోనే తిరిగి బదిలీకావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా ప్రభుత్వంలో చలనంలేదు

**గార్ల, మే19 (ప్రభాతవార్త):**

మండల పరిధి రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో చెక్‌డ్యాం మీదుగా వెళ్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటు ప్రాణనష్టం జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం లేకుండా పోతుందని, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రమాదాల భారి నుండి కాపాడాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మాజీ వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సిమెంట్ బ్రిక్స్ లోడ్‌తో ఉన్న ట్రాక్టర్ గార్ల నుండి గొల్లచర్లకు పోయే క్రమంలో చెక్‌డ్యాం మీదుగా పోతు ప్రమాదానికి గురై చెక్‌డ్యాంలో పడిపోయిందని సరియైన రహదారి మార్గం లేకపోవడంతో ఇలా ప్రతియేటా వాహనాలతో ప్రయాణం చేస్తు పాఖాలయేటిలో పడిపోయి ప్రాణనష్టం, ఆస్తినష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలంలో పాఖాలయేటి వరదనీరు చెక్‌డ్యాం మీదుగా ప్రవహిస్తు రాకపోకలు నిలిచిపోతాయని, దీంతో రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీ పరిధి గ్రామాల ప్రజలకు మండల కేంద్రంతో సంబందాలు తెగిపోయి అత్యవసర సమయాలతో, నిత్యం పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, నిత్యం కూలీనాలి చేసుకుని బ్రతికే కూలీలు జీవితాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతాయని, ప్రతియేటా దుర్భర



పరిస్థితులు, ప్రమాదాల భారిన పడినా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లుగా లేదని, ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ప్రజల గోసలను ఆలకించి బడ్జెట్ కెటాయించి నిర్మాణ పనులను ప్రారంభించి ప్రమాదాల భారిన పడకుండా ప్రజలను కాపాడాలని ఆయన కోరారు.






# ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

**పర్వతగిరి, మే 19, (ప్రభాతవార్త)**

మండలంలోని స్థానిక జెడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో 15రోజులపాటు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం సోమవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమం సందర్భంగా క్యాంపు నిర్వాహకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం వల్ల బాల బాలికలలో దాగి ఉన్న ప్రత్యేక నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవడానికి అవకాశం లభించిందని అన్నారు. ఈ శిబిరానికి 100శాతం హాజరైనా విద్యార్థి హరిప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో సమయాన్ని వృధాగా





గడపకుండా బాల బాలికలకు శారీరక మానసిక ఉల్లాసంతో పాటు జీవన నైపుణ్యాల గురించి అవగాహన పొందే వీలు కలిగిందని అన్నారు. చివరి రోజు సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు క్రికెట్, క్యారమ్స్, స్కిప్పింగ్, డ్రాయింగ్ సాంగ్స్, డాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 70మంది విద్యార్థులతో పాటు వాలంటీర్లుగా మహంకాళి రామస్వామి, పి.అనిల్ కుమార్ పిఈటి, టి.సుప్రజ, జయరావు పాల్గొన్నారు.

# ఏజన్సి గిరిజన ప్రాంతాలకు తాగు, సాగునీరందించాలి

## -గోదావరి జలసాధన కమిటి చైర్మన్ జంపాలవిశ్వ

**గార్ల, మే19 (ప్రభాతవార్త):**

మున్నేరు నీటిని కాంగ్రెస్‌ప్రభుత్వం పాలేరుకు తరలించాలని పూనుకోవడం అన్యాయమని, రాజ్యాంగ విరుద్ధమని మున్నేరు ప్రాజెక్టు నిర్మించి ఏజన్సి గిరిజన ప్రాంతాలకు తాగు, సాగునీరందించాలని గోదావరి జలసాధన సమితి చైర్మన్ జంపాల విశ్వ డిమాండ్ చేశారు. మున్నేరును పాలేరుకు తరలించేందుకు విడుదల చేసిన జీఓ98ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం గోదివరి జలసాధన కమిటి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో ధర్నాకార్యక్రమం చేపట్టారు. గతప్రభుత్వాలు 50యేండ్ల నుండి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణాన్ని పెండింగ్‌లో పెట్టి స్థానిక ఏజన్సి గ్రామాలకు నీరందించకుండా నిర్లక్ష్యం చేస్తువచ్చారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీళ్లను తరలించడమే కాకుండా మున్నేరు నీటిని కూడ సీతారామ కెనాల్ ద్వారా పాలేరుకు తరలించాలని జీఓ విడుదలచేసి 162కోట్లు రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టడానికి సిద్దపడుతుందన్నారు. కాని 100కోట్లతో మున్నేరు ప్రాజెక్టు నిర్మిస్తే గార్ల, డోర్నకల్, కారేపల్లి, కామేపల్లి, ఖమ్మం రూరల్ మండలాలకు తాగు, సాగునీరుఅందించవచ్చని సూచించారు. విడుదల చేసి జీఓ98ని వెంటనే రద్దు చేయాలని, మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఏజన్సి గిరిజన ప్రాంతాల ప్రజలకు తాగు సాగు నీరుఅందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సత్రు, నాయకులు గౌనిభద్రయ్య, సిపిఐమండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఎం నాయకులు సంగు నాగేంద్ర పవన్‌కుమార్, టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, బిఆర్ఎస్ నాయకులు ముంగి రాములు, మహిళా నాయకురాలు శారధ, అనసూర్య, భారతి, రాధ, నరసింహా, మోహన్, తదితరులున్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

## జిల్లా షేక్ కలెక్టర్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ దరఖాస్తుల సర్వే, మార్కింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ..అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 90 శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మిగిలిన పెండింగ్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే పరిశీలన చేసిన దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో త్వరగా నమోదు చేయాలని, పైలట్ మండలాల కింద 12 గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ మార్కింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో



బేస్మెంట్ పూర్తైన వాటికి నగదు చెల్లింపుల్లో కూడా రాష్ట్ర స్థాయిలో జిల్లా ఉన్నత స్థానంలో ఉందన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల కింద ఉప కులాల వారీగా అర్హులను ఎంపిక చేసేందుకు గాను క్షుణ్ణంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతోందని, ఇంకా 20 శాతం ధాన్యం కొనుగోలు మిగిలి ఉందని, అందుకు సంబంధించి కొనుగోళ్లు మొత్తం పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. రేషన్ దుకాణాలు తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, పర్యవేక్షి ంచాలన్నారు. తాగునీటి సరఫరాలో వేసవి కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలు చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ఎక్కడా కూడా మంచి నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఎరువుల దుకాణాలను తహసీల్దార్లు, ఏఈఓలు, ఎంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, జిల్లాకు సరిపడా విత్తనాలు వచ్చాయని, విత్తనాల కొరత రాకుండా, నాణ్యమైన విత్తనాల క్రయవిక్రయాలు జరిగేలా చూడాలని, ప్రతి దుకాణంలో ధరల పట్టిక బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల తాకిడితో కుంభమేళాను తలపిస్తున్న కాళేశ్వరం

కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త

భక్తుల తాకిడితో కుంభమేళ లాగా కాళేశ్వరం తలపిస్తుంది. సోమవారం ఉదయం నుండే పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటుంన్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివస్తున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే చేరుకుంటున్నారు. కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్‌లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి. ఇది కుంభ మేళాను తలపించేలా ఉంది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలంచారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# ప్రభుత్వం రైతుల నుండి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

## ఎండి అంజాద్ పాషా డిమాండ్.

## మిల్లర్ల దోపిడి అరికట్టాలంటూ

## జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం

ములుగు జిల్లా క్రైమ్,

తరుగు పేరుతో మిల్లర్లు రైతులను నిలువునా దోచుకుంటున్న ఘటనలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం కన్నేసింది... ఈ క్రమంలోములుగు జిల్లాలోని ధాన్యం కొనుగోలు సెంటర్లలలో అసలేం జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం పరిశీలించగా... రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లుల వద్దకు చేరిన తర్వాత రైస్ మిల్లు యజమానులు తరుగు, తేమ అని రకరకాల పేర్లతో రైతుల తెచ్చిన ధాన్యంలో తరుగు పేరుతో కొర్రీలు పెట్టడమే లక్ష్యంగా రైతుల తెచ్చిన ధాన్యంలో క్వింటాకు 5 కేజీల నుండి 10 కేజీల వరకు కటింగ్ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని మిల్లర్ల దోపిడిని అరికట్టాలని, రైతుల వద్ద ప్రభుత్వం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని, బాయిల్డ్ రైస్ మిల్లులకు రైతుల ధాన్యాన్ని అమ్మాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి స్పందన లేకపోతే రైతులందరిని సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. అడిషనల్ కలెక్టర్ కి రైతు సంఘం బృందం వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బానోత్ నారాయణ సింగ్. మంకెడు. కృష్ణయ్య, కొట్టం సమ్మయ్య. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు వేగవంతమైన దర్శనం చేసుకునేందుకు చర్యలు చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త



సరస్వతి ఘాట్, సమాచార కేంద్రం మరియు దేవాలయాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు వేగవంతమైన దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద ఎలాంటి అపరిశుభ్రత లేకుండా ఉండేలా చూడాలని, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రత పాటించాలన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లలో వేయాలని సూచించారు. నదీ పవిత్రతను కాపాడేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే, సమాచారం కేంద్రాల నుండి నిరంతరంగా ప్రకటనలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించవచ్చని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ గృహాల నిర్మాణం వేగవంతం చేయలి

## -జిల్లా కలెక్టర్ సత్యశారద

దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త



ఇందిరమ్మ గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ గృహ నిర్మాణాల లబ్ధిదారుల గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ గృహాలు జూన్ 2 వరకు పూర్తి చేయాలన్నారు. త్వరగా పూర్తి చేసి ఇల్లును పొందాలన్నారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎంపిడివో లెక్కల అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 74 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు



కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.